# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 107 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 19 - ఏప్రిల్ - 2025


## టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా
# జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ అభివృద్ధి కోసం నేర్చుకున్నానన్న రేవంత్ రెడ్డి
- భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తుని నిర్మించుదామని పిలుపు
- జపాన్ పర్యటనలో పలు దిగ్గజ కంపెనీలతో రేవంత్ రెడ్డి బృందం భేటీ



వివరాలు 2లో..

తెలంగాణ రాజధాని హైదరాబాద్ అభివృద్ధికి జపాన్ రాజధాని టోక్యో నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన టోక్యోలో నిర్వహించిన భారత్-జపాన్ భాగస్వామ్య రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత్, జపాన్ దేశాలు కలిసి ప్రపంచానికి ఒక అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జపాన్ పర్యటనలో రేవంత్ రెడ్డి బృందం పలు దిగ్గజ కంపెనీలతో సమావేశమైంది. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని జపాన్ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. లైఫ్ సైన్సెస్, జీసీసీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. ఈవీ, టెక్స్‌టైల్స్, ఏఐ, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్‌లో పెట్టుబడులను ఆహ్వానించారు.

## 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయండి:



- విద్యా వ్యవస్థలో దళిత, ఆదివాసీ వర్గాల విద్యార్థులు వివక్ష ఎదుర్కొంటున్నారన్న రాహుల్ గాంధీ
- అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టం మరే బిడ్డా ఎదుర్కోకూడదన్న రాహుల్ గాంధీ
- ఇలాంటి హత్యలకు ఇకనైనా ముగింపు పలకాలన్న రాహుల్ గాంధీ

హైదరాబాద్ : విద్యావ్యవస్థలో బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశారు. మన విద్యా వ్యవస్థలో నేటికీ దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు వివక్షను ఎదుర్కొంటుండటం సిగ్గుచేటని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను విశ్వసిస్తున్నానని రాహుల్ గాంధీ అన్నారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం..

- హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది.
- బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానపడుతున్నది.



హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన

## కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో
# కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి



- హైదరాబాద్ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్న
- బీజేపీని ఓడించే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయని విమర్శ
- బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదన్న కిషన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ పట్ల ఎలా వ్యవహరించాలనే దానిపై కేటీఆర్ సర్టిఫికెట్ బీజేపీకి అవసరం లేదని

## తెలంగాణలో తోషిబా
# భారీ పెట్టుబడులు



- హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో కొత్త ఫ్యాక్టరీ పెట్టనున్న తోషిబా
- జపాన్ లో రేవంత్ సమక్షంలో ఒప్పందం
- రూ. 562 కోట్ల పెట్టుబడులు పెడుతున్న తోషిబా

జపాన్ దిగ్గజ సంస్థ తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో

## ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
# ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీఎం పిలుపు

- స్వర్ణాంధ్ర సంకల్పంలో భాగంగా ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర
- ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొనాలని సీఎం చంద్రబాబు పిలుపు
- చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు.
- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని



వివరాలు 2లో..

అమరావతి 2047: స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరించి వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం థీమ్'ను ఎంచుకున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుందని వెల్లడించారు. స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం రోజు జరుపుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్?ను ఎంచుకుని నిర్వహిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. ఎక్కడికక్కడ ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండని సూచించారు. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జీ సభ్యులను గుర్తించి


## ఇదే అసలు సిసలైన మన భారతీయ ఆత్మ
# పవన్ కల్యాణ్


వివరాలు 2లో..

- భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు
- స్వాగతించిన పవన్ కల్యాణ్
- భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని వెల్లడి
- మన ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధృవీకరణ అవసరం లేదని వివరణ

అమరావతి : భారతదేశపు అమూల్యమైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో లభిస్తున్న గౌరవం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రశంసలు తెలిపారు. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, భరతముని నాట్యశాస్త్రాని

## రాబోయే 3 రోజుల్లో
# రాష్ట్రంలో పిడుగులతో వర్షాలు



- ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలతో భిన్న వాతావరణం
- రాబోయే 3 రోజుల్లో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపిన వాతావరణ విభాగం
- కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో వర్షాలు పడుతున్నాయి.

అమరావతి : వాతావరణ అనిశ్చితి ప్రభావంతో ఓ వైపు ఎండలు, మరోవైపు వర్షాలతో రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట భానుడు నెత్తిన నిప్పుల కుంపటిని తలపిస్తున్నాడు. ఈ వేసవి చాలా హాట్ అన్న అంచనాలు నిజం చేస్తూ ఎండలు఼ తారెత్తిస్తున్నాయి.

## బెట్టింగ్ యాప్‌లపై యూట్యూబర్ పోస్టు
# స్పందించిన మంత్రి లోకేశ్

- బెట్టింగ్ యాప్‌లపై పౌరులు పెట్టిన పోస్టులపై మంత్రి లోకేశ్ స్పందన
- సినీతారలు ప్రచారం చేసే యాప్‌లతో జీవితాలు నాశనం అవుతున్నాయని పోస్టులు
- ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు.



అమరావతి : దేశానికే ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. బెట్టింగ్ యాప్‌లపై యూట్యూబర్ పెట్టిన పోస్టులపై మంత్రి లోకేశ్ స్పందించారు. నిరంతర అవగాహన, బెట్టింగ్ యాప్‌లపై కఠిన శిక్షలు బెట్టింగ్ యాప్?ల నియంత్రణకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడిన వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నానని, ఇది ఆపుతామని స్పష్టం చేసారు. సినీ తారాలు ప్రచారంతో నిర్వహించే బెట్టింగ్ యాప్?ల వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయంటూ పౌరులు పెట్టిన పోస్ట్?పై మంత్రి లోకేశ్ స్పందించారు.

## దిల్లీ పాలనకు తమిళనాడు లొంగదు'
# కేంద్రంపై స్టాలిన్ ఫైర్

- 2026 ఎన్నికల్లో కూడా తమ పార్టీనే గెలుస్తుందని ధీమా
- అమిత్ షాకు పలు ప్రశ్నలు సంధించిన స్టాలిన్
- ఇతర రాష్ట్రాల తరహాలో పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఇక్కడ కుదరదని స్పష్టం
- ఈ నేపథ్యంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై విస్తృతంగా పోరాటం చేస్తోంది స్టాలిన్ ప్రభుత్వం.


వివరాలు 2లో..

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విరుచుకుపడ్డారు. తమిళనాడులో 2026లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపైన స్పందిస్తూ, దిల్లీ పరిపాలనకు తమిళనాడు లొంగదన్నారు. ఆ ప్రత్యేకత తమిళనాడుకు ఉందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల తరహాలో పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఇక్కడ కుదరదని స్పష్టం చేశారు. 2026 ఎన్నికల్లో కూడా తమ పార్టీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే భాషా వివాదం నేపథ్యంలో ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామని స్టాలిన్ చెప్పారు. తమిళనాడుకు నీట్ నుంచి

## ‘రోహిత్ వేముల’ చట్టాన్ని
# రూపొందించి అమలు చేయండి:

మొదటి పేజీ తరువాయి

కొందరు వ్యక్తులు చూపిన వివక్ష కారణంగా ఎంతో భవిష్యత్తు ఉన్న రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి యువత ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలకు ఇకనైనా ముగింపు పలకాలని ఆ లేఖలో రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం..

మొదటి పేజీ తరువాయి

అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురుస్తుంది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతున్నది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రాబోయే గంటలో హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

## కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో
# కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటం సరికాదని అన్నారు. బేగంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికపై నిర్వహించిన బీజేపీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. తమ పార్టీని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పనిచేస్తున్నాయని విమర్శించారు. బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీ కనుసన్నుల్లో నడుస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో పోటీ చేసిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు. మూడు కుటుంబ పార్టీలు కలిసి బీజేపీని ఓడించాలని చూస్తున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ సిటీ మాత్రమే కాదని, అంబర్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి కూడా ఈ నగరంలో భాగమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉన్న ప్రాంతాలనే బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని ఆరోపించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తేనే నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న కృషి వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం
# ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీఎం పిలుపు

మొదటి పేజీ తరువాయి

వారి సేవలను వినియోగించుకోవాలని అన్నారు. రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్లు సీఎం చంద్రబాబు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం: గత 6 నెలలుగా స్వచ్ఛ స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ప్రతి నెల 3వ శనివారం క్రమం తప్పకుండా ఒక్కొక్క థీమ్?తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. రేపు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి మంత్రి దిశా నిర్దేశం చేశారు. టెలికాన్ఫరెన్స్‌కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛఆంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు హాజరయ్యారు. రేపు ఇ- చెక్ అనే థీమ్?తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. షాపులు, ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్?ను పూర్తిగా సేకరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలతో కలిసి అన్ని ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

# తెలంగాణలో తోషిబా భారీ పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ షిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. దీంతోపాటు పవర్ ట్రాన్స్ ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్ గేర్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్ గ్రేడ్ చేయనుంది. కొత్త ప్లాంట్ ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు రానున్నాయి. టీటీడీఐకి రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలు ఉన్నాయి. కొత్త పెట్టుబడులతో ఇప్పుడు మూడో ఫ్యాక్టరీ రానుంది.

## రోజుకు అసలు ఎన్ని అరటి పండ్లను తినవచ్చు..?
## ఏయే అనారోగ్యాలు ఉన్నవారు ఈ పండ్లను తినకూడదు..?



మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉండే పండ్లలో అరటి పండ్లు కూడా ఒకటి. అరటి పండ్లు ధర కూడా తక్కువగానే ఉంటాయి. కనుక ఎవరైనా ఈ పండ్లను కొని తినవచ్చు. అరటి పండ్లు మనకు అందించే ప్రయోజనాలు అమోఘమనే చెప్పాలి. అనేక పోషకాలు ఈ పండ్లలో ఉంటాయి. అరటి పండ్లలో మాంగనీస్, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఒక మీడియం సైజ్ అరటి పండును తింటే మనకు సుమారుగా 105 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలె 27 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, విటమిన్ సి 10 మిల్లీగ్రాములు, విటమిన్ బి6 0.43 మిల్లీగ్రాములు, పొటాషియం 422 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే మాంగనీస్, మెగ్నిషియం కూడా అధిక మొత్తంలో మనకు అరటి పండ్ల ద్వారా లభిస్తాయి. అందువల్ల ఈ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు.

### రోజుకు 1 పండును తినవచ్చు..

అరటి పండ్లలో అనేక వృక్ష సంబంధ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం వారంలో కనీసం 5 సార్లు పండ్లను తింటే తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తేలింది. కనుక అరటి పండ్లను తరచూ తినవచ్చు. అయితే ఈ పండ్లను రోజుకు ఎన్ని తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పరిశోధకులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. అరటి పండ్లను మరీ అతిగా తినకూడదు. ఆరోగ్యవంతమైన వ్యక్తులు రోజుకు 2 వరకు అరటి పండ్లను మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే బరువు పెరుగుతారని పరిశోధకులు చెబుతున్నారు. ఇక ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నవారు రోజుకు 1 అరటి పండును తినవచ్చు. మోతాదుకు మించితే దుష్పరిణామాలు ఎదురవుతాయని అంటున్నారు.

### బరువు ఎక్కువగా ఉన్నవారు తినకూడదు..

అరటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా అసిడిటీ, మలబద్దకం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే అరటి పండ్లను మరీ అతిగా తింటే ఫైబర్ అధికంగా చేరుతుంది కనుక అజీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో పొట్టలో గ్యాస్ తయారవుతుంది. కాబట్టి ఈ పండ్లను మోతాదులోనే తినాలి. అలాగే అరటి పండ్లను అధికంగా తింటే బరువు పెరిగే అవకాశం ఉంటుంది. బక్క పలుచగా ఉండే వారు లేదా వ్యాయామం, శారీరక శ్రమ చేసేవారు అరటి పండ్లను కాస్త ఎక్కువగానే తినవచ్చు. కానీ బరువు ఎక్కువగా ఉన్నవారు, కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నవారు, బరువు తగ్గాలని చూస్తున్న వారు అరటి పండ్లను అధికంగా తినకూడదు. రోజుకు ఒక పండు కన్నా ఎక్కువగా తినకూడదు.

### అతి నిద్ర సమస్య ఉన్నవారు..

అరటి పండ్లను తింటే తక్షణ శక్తి లభిస్తుంది. నీరసంగా, అలసటగా ఉన్నవారు ఈ పండ్లను 2 వరకు తినవచ్చు. మరీ అతిగా తింటే శరీరంలో అధికంగా క్యాలరీలు చేరుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది సెరటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. కానీ అతి నిద్ర సమస్య ఉన్నవారు అరటి పండ్లను తినకూడదు. ఇలా అరటి పండ్లను తినే విషయంలో జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. దీంతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## ఇదే అసలు సిసలైన
# మన భారతీయ ఆత్మ: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

చోటు దక్కడాన్ని ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతి గొప్పదనాన్ని, సనాతన ధర్మం ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం సనాతన ధర్మానికి ప్రతీక అని, దేశ సంస్కృతే దాని అసలు సిసలు ఆత్మ వంటిదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శ్రీమద్ భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనల నుంచి భరతముని నాట్యశాస్త్రం వరకు మన నాగరికత ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాచీన విజ్ఞాన సంపదకు ఎవరి ధ్రువీకరణ అవసరం లేనప్పటికీ, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల గుర్తింపు మన సమిష్టి విశ్వాసాన్ని, నమ్మకాలను మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిబద్ధత వల్లే భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సారాంశానికి ప్రపంచ వేదికపై తగిన గౌరవం లభిస్తోందని పవన్ కళ్యాణ్ కొనియాడారు. వారి



నాయకత్వంలో భారతదేశపు గొప్పతనం అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతోందని ఆయన తెలిపారు. భారతీయ కీర్తి ప్రతిష్టలను, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, భావి తరాలకు అందించేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# రాబోయే 3 రోజుల్లో రాష్ట్రంలో పిడుగులతో వర్షాలు

మొదటి పేజీ తరువాయి

మరోవైపు సాయంత్రం కాగానే వాతావరణం చల్లబడిపోతోంది. హోరు గాలితో మొదలై చిటపట చినుకులు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో వర్షాలు పడుతున్నాయి. పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు: వాతావరణ అనిశ్చితి ప్రభావంతో రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులు పడటంతో పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు



అవకాశముందని పేర్కొంది. 36 ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు: మరోవైపు గురువారం(17/04/2025) నంద్యాల జిల్లా గోస్పాడు, రుద్రవరంలో 42.1 డిగ్రీలు, వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో 41.5, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 41.4, కర్నూలులో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. 36 ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని వెల్లడించింది.

# దిల్లీ పాలనకు తమిళనాడు లొంగదు’- కేంద్రంపై స్టాలిన్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

మినహాయింపు ఇస్తామని, త్రిభాషా సూత్రాన్ని అమలు చేయబోమని అమిత్ షా హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనతో (పార్లమెంటరీ ఎన్నికల్లో) సీట్లను తగ్గించమని చెప్పగలరా స్టాలిన్ అని నిలదీశారు. ఇటీవల కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడు ప్రజలను కించపరిచేలా మాట్లాడారని, అమిత్‌షా సైతం అదే విధమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారమే కేంద్రం, రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని, ఎవరూ ఎవరికి సబార్డినేట్ కాదని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చెప్పారని గుర్తుచేశారు. కాగా జాతీయ విద్యలో త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ మొదలైన విషయాలపై తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో తీవ్రంగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై విస్తృతంగా పోరాటం చేస్తోంది స్టాలిన్ ప్రభుత్వం. దీని కోసం ఇటీవల ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాల స్వయం సాధికారత కోసం అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తుందని చెప్పారు. రాష్ట్రాల చట్టబద్ధ హక్కులను పరిరక్షించడంతోపాటు కేంద్ర, రాష్ట్రాల



మధ్య సంబంధాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేశామని స్టాలిన్ వివరించారు. మరోవైపు వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో అన్నాడీఎంకే కలిసి పోటీ చేయనుంది. ఈ క్రమంలోనే మాట్లాడిన అమిత్ షా, 2026లో తమిళనాట అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# బంగాళాఖాతం చుట్టూ... స్నేహవారధి

రష్యా-ఉక్రెయిన్, హమాస్-ఇజ్రాయెల్ యుద్ధాలకు తోడు ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల అంతర్యుద్ధాలు కొనసాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై సుంకాల సమరం తీవ్రతరం చేశారు. ఇలా ప్రపంచాన్ని ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు చుట్టుముట్టిన సమయంలోనే థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఇటీవల ‘బిమ్‌స్టెక్’ ఆరో శిఖరాగ్ర సదస్సు జరిగింది. రష్యా-ఉక్రెయిన్, హమాస్-ఇజ్రాయెల్ యుద్ధాలకు తోడు ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల అంతర్యుద్ధాలు కొనసాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై సుంకాల సమరం తీవ్రతరం చేశారు. ఇలా ప్రపంచాన్ని ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు చుట్టుముట్టిన సమయంలోనే థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఇటీవల ‘బిమ్‌స్టెక్’ ఆరో శిఖరాగ్ర సదస్సు జరిగింది. బంగాళాఖాత ప్రాంత దేశాల మధ్య వివిధ రంగాల్లో ఆర్థిక, సాంకేతిక సహకార సాధనా సంస్థను ‘బిమ్‌స్టెక్’గా వ్యవహరిస్తున్నారు. 1997లో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్‌లతో ఇది ఏర్పడింది. ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లలో పెను భూకంపం సంభవించిన కొద్ది రోజులకే థాయి ప్రభుత్వం ఆరో ‘బిమ్‌స్టెక్’ శిఖరాగ్ర సభను నిర్వహించి, సానుకూల ఫలితాలు సాధించింది. ప్రాంతీయ సహకార సాధనకు ప్రపంచంలో ఇతర కూటముల మాదిరిగా దక్షిణాసియాలోనూ ‘సార్క్’ ఉంది. అయితే, భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల వల్ల అది సజావుగా నడవడం లేదు. పాక్‌తో ఉన్న వైరం వంటిది భారత్‌కు తూర్పు దేశాలతో లేదు. ‘బిమ్‌స్టెక్’ ఈ దేశాల మధ్య సహకార వృద్ధికి వేదిక అవుతోంది.

### వాణిజ్య భద్రతకు...

బంగాళాఖాతం వెంబడి భారత్‌కు 6,500 కిలోమీటర్ల తీరం ఉంది. ఈ సముద్ర తీర దేశాలతోపాటు ఆగ్నేయాసియా ప్రాంతాలతో ఆర్థిక, వ్యాపార, సహకార సంబంధాలను వృద్ధి చేసుకోవడానికి భారత్ కృషి చేస్తోంది. ఆగ్నేయాసియా దేశాల సంఘం(ఆసియాన్) సమావేశాల్లో భారత్ వ్యూహాత్మక భాగస్వామి హోదాలో పాల్గొంటోంది. దక్షిణాసియా, ఆగ్నేయాసియాల మధ్య ‘బిమ్‌స్టెక్’ వారధిగా నిలుస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ప్రపంచ వాణిజ్యంలో 33శాతం బంగాళాఖాతం గుండానే జరుగుతోంది. నౌకల్లో కంటైనర్ల ద్వారా జరిగే వాణిజ్యంలో 50శాతం ఈ సముద్రం గుండానే నడుస్తోంది. కాబట్టి ఈ వాణిజ్యానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకోవడం, సముద్ర దొంగల ఆటకట్టించడం చాలా ముఖ్యం. కొన్ని సైబర్ నేర ముఠాలు భారతీయ సాఫ్ట్‌వేర్ నిపుణులను ప్రలోభపెట్టి మయన్మార్-థాయి సరిహద్దులకు రప్పించి అక్కడి అక్రమ క్యాసినోలు, సైబర్ నేరాల కేంద్రాల్లో బంధించి పనిచేయిస్తున్నాయి. ఇటీవల థాయ్‌లాండ్ ప్రభుత్వ సహకారంతో 283 మంది భారతీయ సాఫ్ట్‌వేర్ సిబ్బందిని విడిపించి స్వదేశానికి తిరిగి రప్పించగలిగాం. ఇలాంటి నేరాలతో పాటు సముద్ర బందిపోట్ల ఆగడాలను అరికట్టి బంగాళాఖాత




తీరంలోని దేశాలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం గురించి ‘బిమ్‌స్టెక్’ జాతీయ భద్రతా సంస్థల అధిపతులు చర్చలు జరిపారు.

### బ్యాంకాక్ విజన్-2030

ఇండియా పొరుగు రాజ్యాలైన మయన్మార్, బంగ్లాదేశ్‌లలో చైనా ఆర్థికంగా పట్టు పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో ‘బిమ్‌స్టెక్’ దేశాలతో భారత్ ఆర్థికంగానే కాకుండా అన్ని రంగాల్లో సహకార భాగస్వామ్యాలను పెంపొందించుకోవడంపై దృష్టి కేంద్రీకరించింది. పైగా ‘బిమ్‌స్టెక్’ దేశాలతో భారత్‌కు సాంస్కృతికంగా సన్నిహిత బంధం ఉంది. మయన్మార్, థాయ్‌లాండ్ నుంచి బౌద్ధ పర్యాటకులు మన దేశంలోని బోధ్ గయ తదితర క్షేత్రాల సందర్శనకు వస్తుంటారు. కొవిడ్ వ్యాపించినప్పుడు ‘బిమ్‌స్టెక్’ దేశాలకు భారత్ భారీగా టీకాలు సరఫరా చేసింది. ఈ దేశాల మధ్య విద్యార్థుల మార్పిడీ ఎక్కువే. ‘బిమ్‌స్టెక్’ దేశాలకు ఇండియా ప్రధాన వాణిజ్య భాగస్వామి కూడా. సభ్యదేశాల నడుమ ఆర్థిక, వ్యాపార సంబంధాల పెంపునకు ‘బిమ్‌స్టెక్’ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటుచేసి శిఖరాగ్ర సభలను నిర్వహించాలని భారత్ ప్రతిపాదించింది. ‘బిమ్‌స్టెక్’ దేశాలకు యూపీఐ అనుసంధానతను ఏర్పరచడానికి, డిజిటల్ ఆర్థిక మౌలిక వసతులను అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ‘బిమ్‌స్టెక్’ దేశాలు డాలర్లలో కాకుండా సొంత కరెన్సీలలోనే వ్యాపారం జరపడం ప్రయోజనకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఈశాన్య భారత రాష్ట్రాల ఆర్థికాభివృద్ధికి ‘బిమ్‌స్టెక్’ సహకారం ఎంతో కీలకమవుతుంది. ఈశాన్య భారతాన్ని మయన్మార్, థాయ్‌లాండ్, నేపాల్ తదితర దేశాలతో రోడ్డు, రైలు, జలమార్గాలు, పైపులైన్లతో అనుసంధానించవచ్చు. ఇదే విషయాన్ని మన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ 20వ ‘బిమ్‌స్టెక్’ మంత్రిత్వ స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. కానీ, ఈశాన్యంలో నెలకొన్న హింసాత్మక వాతావరణం ఈ లక్ష్య సాధనకు అడ్డంకిగా మారింది. ఈ పరిస్థితుల్లోనే ‘బిమ్‌స్టెక్’ శిఖరాగ్ర సదస్సు మొదటిసారిగా బ్యాంకాక్ విజన్-2030 పత్రాన్ని ఆమోదించింది. థాయ్‌లాండ్ సింధుశాఖకు, బంగాళాఖాతానికి మధ్యబీ థాయి, మయన్మార్, భారత్‌ల మధ్య అనుసంధానాన్ని మరింత విస్తరించాలని ఈ పత్రం పేర్కొంటోంది.

బంగ్లాదేశ్‌కు హెచ్చరిక

షేక్ హసీనా పదవి కోల్పోయిన తరవాత భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు సజావుగా లేవు. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ విధానాలు, ప్రకటనలు రెండు దేశాల మధ్య దూరం పెంచుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బ్యాంకాక్‌లో బంగ్లా ప్రతినిధుల విజ్ఞప్తిపై భారత ప్రతినిధి వర్గం విడిగా సమావేశమైంది. బంగ్లాదేశ్‌లో ఎవరు అధికారంలో ఉన్నా వారితో లాంఛనంగా దౌత్య సంబంధాలు కొనసాగిస్తామని భారత్ తెలిపింది. తన ఆర్థిక, వ్యూహపరమైన ప్రయోజనాలకు, బంగ్లాలోని మైనారిటీ వర్గాలను కాపాడుకోవడానికి అవసరమైతే కఠిన విధానాలను అనుసరించడానికీ వెనకాడబోమని భారత్ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్టే భారతీయ రేవుల నుంచి ఇతర దేశాలకు బంగ్లా సరకుల రవాణా హక్కును రద్దుచేసింది. మయన్మార్ సైనిక పాలకుడు మిన్ ఔంగ్ లైంగ్‌తోనూ మోదీ మాట్లాడారు. చర్చల ద్వారా ఆ దేశంలో త్వరగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరగాలని సూచించారు. మయన్మార్‌లో శాంతి సుస్థిరతలు నెలకొంటే ఆ దేశం గుండా ఇతర ఆసియా రాజ్యాలతో భారత్‌కు శీఘ్ర అనుసంధానత ఏర్పడుతుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా సంక్షుభిత వాతావరణం నెలకొన్న దృష్ట్యా ‘బిమ్‌స్టెక్’ వంటి ప్రాంతీయ సహకార వేదికలకు ప్రాధాన్యం పెరిగింది. అవి శాంతి, అభివృద్ధి సాధనలో కీలక పాత్ర పోషించగలుగుతాయి. భారత్ తదితర దేశాలు ఈ వేదికల ద్వారా ప్రపంచ గతిని ప్రభావితం చేయగలుగుతాయి.

## కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ప్రధాన మోడీకి కీలక విజ్ఞప్తి చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



గచ్చిబౌలి: కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాల పైన విచారణ చేపట్టి కాంగ్రెస్ బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని ప్రధానికి కేటీఆర్ సూచన రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసం పైన ప్రధానమంత్రి మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం కంచ గచ్చిబౌలి భూముల్లో 10వేల కోట్ల ఆర్థిక మోసానికి పాల్పడింది ఇప్పటికే సిబిసఐ, సెబి, ఆర్.బి.ఐ సంస్థలకు ఆధారాలతో సహా కాంగ్రెస్ చేసిన పదివేల కోట్ల ఆర్థిక మోసం గురించి తెలియజేశాము సుప్రీంకోర్టు పంపించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కూడా ఈ అంశంలో ఆర్థిక అవకతవకలు జరిగిన అంశాన్ని నిర్ధారించింది కంచ గచ్చిబౌలిలో చేసిన పదివేల కోట్ల రూపాయల ఆర్థిక అక్రమాల పైన వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి ప్రధానిని విజ్ఞప్తి చేసిన కేటీఆర్.

## కార్పొరేట్ కరికశత్వం పిల్లల ప్రాణాలను లెక్కచేయని నారాయణ




మాదాపూర్: నారాయణ మాదాపూర్ వాల్మీకి భవన్ లో విద్యార్థులు హాలిడేస్ ఇవ్వకపోతే సూసైడ్ చేసుకుంటామని 100 కి ఫోన్ చేసి వాళ్ళ బాధ వెళ్ళ భుచ్చుకున్న పట్టించుకోని యాజమాన్యం. గత ఐదురోజుల క్రితం ఏఐఎఫ్డిఎస్ మరియు బిఎస్ఎఫ్ఐ ఆద్వర్యం లో హాలిడేస్ కావాలని విద్యార్థులు ప్రత్యక్షంగా నినాదాలు ఇస్తూ నిరసన తెలియడం జరిగింది మళ్ళీ నిన్న కూడా విద్యార్థులు క్లాసులు బైకాట్ చేసి 3 గంటల పాటు హాలిడేస్ కావాలని నిరసన తెలియడం జరిగింది గత వారం రోజులుగా రేపు హాలిడేస్ ప్రకటిస్తాం అని విద్యార్థి సంఘాల మాటలు కూడా వినకుండా కాలయాపన చేస్తున్న విద్యార్థులు చదువుల చట్రం పడేసి తీవ్ర మనోవేదన గురించేస్తున్నారు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ మార్చి 30 తరువాత హాలిడేస్ ప్రకటించిన నారాయణ యాజమాన్య తమ సొంత నిర్ణయాలు తీసుకుంటూ ఇబ్బంది పెడుతున్నారు తాజాగా నిన్న విద్యార్థులు చేసిన పోరాటం సద్దుమనచడం కోసం నారాయణ వాల్మీకి భవన్ ప్రిన్సిపాల్ భాను వర్ధన్, ఏ జి యం ఉపేందర్ రెడ్డి హాలిడేస్ ఇస్తామని హామీ ఇచ్చారు. నిన్న ఇచ్చిన ఇచ్చి ఇప్పటివరకు పిల్లలని పంపియాక పోవడం అది తెలుసుకొని వెళ్ళిన ఏ ఎఫ్ డి వై బృందం యాజమాన్యం తో మాట్లాడుతుండగా పోలీస్ అధికారి వచ్చి విద్యార్థులు 100 కి కాల్ చేసి సూసైడ్ చేసుకుంటాం అని చెప్తున్నారు మాదాపూర్ పోలీస్ అధికారులు రావడం జరిగింది అయిన విద్యార్థులను పంపిస్తాం అని చెప్పడం లేదు రిజల్ట్స్ ముందు రోజు పంపిస్తాం అని కర్కశంగా ప్రవర్తిస్తున్నారు. ఏ ఒక విద్యార్థికి హాని జరిగిన విద్యార్థి విద్యార్థి ఊరుకోవని వెనువెంటనే విద్యార్థులకు హాలిడేస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్లన్న గుడికి 50 వేల రూపాయల విరాళం..

### దైవభక్తి చాటుకున్న జంగిటి విద్యనాథ్



బచ్చన్నపేట: సామాజికవేత్త , కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు జంగిటివిద్యనాథ్ పలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తూ , దైవభక్తితో గుడి నిర్మాణాలకు విరాళలు అందిస్తున్నారు. జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పడమటి కేశవాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్లన్న గుడికి 50 వేల రూపాయల విరాళం గా అందించారు. ఈ సందర్భంగా దైవభక్తి చాటుకున్న జంగిటి విద్యనాథ్ కు ఆ గుడి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ దేవుడు ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుడిని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల సోములు యాదవ్ , చల్ల సంతోష్ రెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి , శేరి నర్సయ్య ,నరసింహ యాదవ్, ఎర్రోళ్ల శివ యాదవ్. తుప్పుడు రాములు యాదవ్,తుప్పుడు బాలయ్య యాదవ్,సింగరి రాజయ్య యాదవ్,ముదొల్ల బాలమల్లు యాదవ్. రాజు యాదవ్. యాదవ సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువుల ను సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతాం

మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనియం

మన భవిష్యత్తు తరాలకు ఆస్తులు కాదు మంచి ఆరోగ్యం

,ప్రశాంత జీవితం ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది

పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి





శేరిలింగంపల్లి: మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు, గుర్నాథమ్, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు, సుందరికరణలో భాగంగా నెక్సెస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, ఐ జి యు ఎస్, హెచ్డీఫ్సీ బ్యాంక్ ల వారి సి ఏస్ ర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలొ భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను జోనల్ కమిషనర్ శ్రీ ఉపేందర్ రెడ్డి , కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

## కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ చెక్కుల రూపేణా లబ్ధిదారులకు అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హాఫీజ్పెట్, చందానగర్ ,భారతి నగర్(పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 193 మంది లబ్ధిదారులకు 1,93,22,388/- ఒక కోటి తొంభై మూడు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల ఎనభై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి , నార్నె శ్రీనివాసరావు తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



# కన్నీళ్లు తెప్పించిన ఏసుక్రీస్తు శిలువ ప్రదర్శన..



శేరిలింగంపల్లి: గుడ్ ఫ్రైడే సందర్భంగా శేరిలింగంపల్లి మదినగూడ విలేజ్ డివైన్ మెర్సీ చర్చిలో ఏసుక్రీస్తు శిలువ నాటకం అద్భుతంగా ప్రదర్శించారు. క్రీస్తును శిలువ వేసిన రోజు శుక్ర వారం రోజు అయితే ఆ శిలువ ద్వారా మానవాళికి మహత్తర సందేశం అందిన రోజుగా పవిత్ర శుక్రవా రంగా అది పరిగణింపబడింది. అందుకే ఇది 'గుడ్ ఫ్రైడే'గా పేరొందింది. క్రైస్తవ సమాజంలో ఇది ప్రాముఖ్యం కల్గిన రోజు. ప్రభువు మరణంలో, ఒక మనిషి మరో మని షిని ప్రేమించాలి అనే సందేశం ప్రతిధ్వనిస్తోంది. ఆ ప్రేమతోనే సాటి మనిషిని క్షమిస్తాడు. తోటి మనిషి పట్ల సహనం ప్రదర్శిస్తాడు. అదే ప్రేమతో సాటివానికి సాయం చేస్తాడు. ప్రభువంతటి గొప్పవాడే



ఏకంగా మనిషి కోసం మరణించాడే, మరి నేనేమి చేస్తున్నాను? అని ప్రతి వ్యక్తీ ప్రశ్నించుకుంటాడు. క్రైస్తవ సమాజంలో క్రిస్మస్కి, గుడ్ ఫ్రైడేకి, ఈస్టర్కి ప్రాముఖ్యం ఉంది. వీటినే మరో రీతిగా చెప్పుకోవలసి వస్తే, జననం, మరణం, పునరుత్థానం అని వివరించు కోవాలి. జనన పునరుత్థానాల్లో దైవిక భావన కనిపిస్తోంది. కానీ మర ణంలో మాత్రం అచ్చంగా మానవీయత కనిపిస్తోంది. మానవీయ గుణగణాల కలబోత అది. మిగిలిన రెండు పండుగలకూ సమన్వయం చేకూర్చి, క్రీస్తు తత్త్వానికి పరిపూర్ణత్వాన్ని అందించిన రోజు ఇది.క్రీస్తు ప్రాణత్యాగం చేసిన రోజు ఇది. ఎన్నో అద్భుతాలు చేసిన క్రీస్తుకు ఈ మరణం నుంచి తప్పించుకోవడానికీ, అసలు తనకు ఆ మరణమే ఎదురుపడకుండా చేసుకోగల శక్తిసామర్థ్యాలు ఉన్నప్పటికీ తండ్రి దేవుని మాటకు విధేయత చూపి మరణాన్ని ఆహ్వానించడంలో గొప్ప సందేశం కనిపిస్తోంది. వాస్తవానికి తప్పు చేసిన మానవుణ్ణి ఈ మరణమే మాటి మాటికీ హెచ్చరిస్తోంది.యేసుక్రీస్తు శిలువ మోసిన విధానం, ఆయన్ను భటులు హింసించిన తీరును కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు భటులుగా లక్ష్మణ్, పూర్ణ, రఘు, అభి సిలువ మోసింది (ఫ్రాన్సిస్), మరియు సీమోనుగా (రవికుమార్), ఏసుక్రీస్తు దగ్గర కన్నీళ్లు కార్చిన తల్లి మరియమ్మ (సెల్వి), ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతికైన ఆయన జీవనం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుంది. చర్చికి హాజరైన క్రైస్తవ సోదరులు నాటక ప్రదర్శన చూసి మంత్ర ముగ్ధులయ్యారు అని చర్చి ప్యారిస్ ఫాదర్ ప్రభాకర్ తెలిపారు మరి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన చర్చి కమ్యూనిటీ ప్రెసిడెంట్ లారెన్స్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు, సెక్రెటరీ రాయప్ప రెడ్డి, ట్రెజరరీ సతీష్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

# రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ

### రూ.562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

హైదరాబాద్, తోషిబా కార్పొరేషన్ యొక్క అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ, ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, టీటీడీఐ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరివర్తనలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. పరిశ్రమల భాగస్వామ్యాలు, వ్యూహాత్మక సహకారాలతో అన్ని రంగాల్లో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని అన్నారు. కొత్త పెట్టుబడులకు తోషిబా చేసుకున్న ఒప్పందం పారిశ్రామిక రంగంలో కొత్త ఉత్సాహమిస్తుందని అన్నారు. టీటీడీఐ చైర్మన్ హిరోషి ఫురుటా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయన్నారు. కొత్త ఆవిష్కరణల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత తెలంగాణను పెట్టుబడుల గమస్థానంగా మార్చుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఉత్సాహంతో ఉన్నట్లు చెప్పారు.

# ఛలో వరంగల్ కు ఇంటికి ఒక్కరు తరలి రావాలని బి ఆర్ ఎస్ నేత రవీందర్ యాదవ్

ఏప్రిల్ 27న ప్రభంజనం సృష్టిస్తాం -

ఛలో వరంగల్ కు తరలిరండి

రజతోత్సవ సభకు రావాలని వాల్ రైటింగ్స్

శేరిలింగంపల్లిలోని పలు ప్రాంతాల్లో సభపై ప్రచారం

వాల్ రైటింగ్స్ కు రంగులు అద్దిన రవీందర్ యాదవ్

కేసీఆర్ రాక కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు

భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి





శేరిలింగంపల్లి: భారాస పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా జరగబోయే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్




లీడర్ రవీందర్ యాదవ్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఛలో వరంగల్.. జై కేసీఆర్ అంటూ రాసిన వాల్ రైటింగ్స్ లో స్వయంగా పాల్గొని రాశారు. రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ప్రతిఒక్కరిని కోరుతున్నానని వెల్లడించారు. తెలంగాణ కోసం నిరంతరం పోరాడే పార్టీగా భారాసకు ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావన్నారు. బంగారు తెలంగాణను నాశనం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసే నిరంకుశ పాలనపై భారాస పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 27న నిర్వహించబోయే సభతో ప్రభంజనం సృష్టించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ జనంలోకి రాక కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. అధికారంలో భారాస లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ భారాస మాత్రమేనన్నారు. జాతీయ పార్టీలకు తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉండదని వెల్లడించారు. తెలంగాణ కోసం ఏర్పడిన భారాస రజతోత్సవ సభను విజయవంతం చేసి.. కాంగ్రెస్ పై పోరుబాటకు సిద్ధం కావాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు..



శేరిలింగంపల్లి : మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ, హైదరాబాద్ 16 ఏప్రిల్ 2025 న దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (నాన్ టీచింగ్ స్టాఫ్) యొక్క ఎన్నికలలో షేక్ నవీద్ ప్రెసిడెంట్ గా వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా గెలిచారు. ఈ ఎన్నికలు ఏప్రిల్ 16 జరిగి 17 తేదీన పలితాలు వెల్లడించారు. మొహమ్మద్ షానవాజ్ అలీ ఖురేషి జనరల్ సెక్రటరీ వరుసగా మూడోసారి, సయ్యద్ గౌస్ సెక్రటరీ 5వ సమయం మరియు సయ్యద్ యూసుఫ్ రజ్వీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరంతరంగా 7వ సారి గెలిచారు. ఈ ఎన్నికలు 2 సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. షేక్ నవీద్ - ప్రెసిడెంట్, ధరమ్‌జీత్ కుమార్ - వైస్ ప్రెసిడెంట్, మొహమ్మద్ షావ్నావాజ్ అలీ ఖురేషి - జనరల్ సెక్రటరీ, ఎంఏ నవాజ్ - జాయింట్ సెక్రటరీ, సయ్యద్ గౌస్ - సెక్రటరీ, సయ్యద్ యూసుఫ్ రజ్వీ - ఆర్గనైజింగ్ సెక్రటరీ, రజాక్ షరీఫ్ - కోశాధికారి, మొహమ్మద్ జావేద్, ఎండీ ఆసిఫ్ , ఎం ఖయ్యూమ్ బాబా ఎగ్జిక్యూటివ్ సభ్యులు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత నవేద్ మాట్లాడుతూ బోధనేతర సిబ్బంది అందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియపరచాడు, అంతర్గత సిబ్బందికి వెయిటేజీ, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, వైద్య సౌకర్యాలు , పదోన్నతి విధానాలు వంటి అన్ని అంశాలపై కష్టపడి పనిచేస్తాము అని హామీ ఇచ్చారు.

## ఆలింపురం గ్రామం ఐకెపి సెంటర్లో పిడుగు...



బచ్చన్న పేట: జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,ఆలింపురం గ్రామంలో ఐకెపి సెంటర్లో పిడుగుపాటుకు 12 మందికి గాయాలు అయ్యాయి ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఒక్కసారిగా గాలి దుమారం , రావడంతో రైతులందరూ వడ్ల పైన వరదలు కప్పి ఐకెపి సెంటర్ లో అందరూ నిలబడడంతో ఒక్కసారిగా పిడుగు పడింది. అందరికీ గాయలవడంతో వెంటనే 108 వాహనాల్లో జనగామ ఏరియా ఆసుపత్రికి రైతులను తరలించారు. విషయం తెలిసిన వెంటనే బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి జనగామ ఏరియా ఆసుపత్రికి హుటాహుటిగా వెళ్లి రైతులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి మెరుగైన చికిత్స , వారికి సహాయం అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల నాయకులు జిల్లా సందీప్, హరికృష్ణ, కర్రే నరేష్ తదితరులు ఉన్నారు.

## పిడుగు పాటుకు గురై మూడు పాడే గేదెలు మృతి..

### రైతులను ఫోన్ ద్వారా పరామర్శించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి



, చేర్యాల: చేర్యాల మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గుడిసె శ్రీధర్ అనే వ్యక్తి రెండు పాడే గేదెలు, అదే గ్రామానికి చెందిన గద్దం నరేష్ అనే వ్యక్తి పాడి గేదె పిడుగుకు గురై మృతి చెందాయి. ఈ అకస్మాత్తుగా జరిగిన ఘటనతో రైతుకు తీవ్ర నష్టం జరిగింది.. ఈ విషయాన్ని తెలుసుకున్న జనగాం ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి, శుక్రవారం బాధిత రైతుల కుటుంబాలను ఫోన్ ద్వారా పరామర్శించారు. వారి బాధను అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు. తర్వాత స్థానిక తహసీల్దార్‌తో మాట్లాడి, ప్రభుత్వం తరఫున వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య రైతులకు ఇలాంటి విపత్తులు జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులను తెచ్చిపెడుతున్నాయన్నారు..ప్రభుత్వ సహాయం వెంటనే అందే దిశగా తాను కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లరైతులు దేశానికి వెన్నెముకలని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉండాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.

## భక్తులు సమర్పించే కానుకల డిపాజిట్లపై టీటీడీ దృష్టి

శ్రీవారి భక్తులు హుండీలో సమర్పించే కానుకల డిపాజిట్లపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించింది. స్వామి సొమ్ముకు భద్రతతో పాటు ఆదాయంపై కూడా శ్రద్ధ వహిస్తోంది. ఈ విషయమై నియమించిన 'ఇన్వెస్ట్మెంట్ ఎక్స్పర్ట్ కమిటీ' చేసిన కీలక ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకుని గోవిందుడి ఖజానాను మరింత పెంచే దిశగా అడుగులు వేస్తోంది. స్వామివారిని దర్శించుకునే భక్తులు తమ స్థాయిని బట్టి హుండీలో కానుకలు సమర్పిస్తుంటారు. హుండీలో నగదుతో పాటు బంగారం, వెండి కూడా అందుతుంటుంది. గతేడాది ఏప్రిల్ నాటి లెక్కల ప్రకారం వివిధ బ్యాంకుల్లో టీటీడీ బంగారు డిపాజిట్లు 11,329 కేజీల వరకు ఉన్నాయి. వీటి విలువ రూ.8,496 కోట్లు ఉండవచ్చని అంచనా. ఇక నగదు ఫిక్సిడ్ డిపాజిట్లు రూ.18వేల కోట్లకు చేరాయి. బంగారు, నగదు డిపాజిట్ల ద్వారా 2024-25 వార్షిక సంవత్సరానికి రూ.1,253 కోట్ల వడ్డీ లభించినట్లు టీటీడీ బడ్జెట్‌లోనూ పొందుపరిచింది.

### డిపాజిట్ల భద్రతపై చైర్మన్, ఈవో ఆరా

ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో ఉన్న శ్రీవారి డిపాజిట్లపై టీటీడీ ప్రత్యేక దృష్టి పెట్టింది. వాటి భద్రతపై చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఆరా తీశారు. ప్రైవేట్ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లు తిరిగి తీసుకుని ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్లు చేయగలమా? ఇందులో ఇబ్బందులు ఉన్నాయా? అనే అంశాలపై అధ్యయనం చేయాలని గతేడాది నవంబరులో జరిగిన బోర్డు సమావేశంలో తీర్మానం చేశారు.

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..? జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?

శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా తమ



కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొబ్బరినూనె..**

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

**జొజొబా ఆయిల్..**

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

**ఆముదం..**

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

## క్షయను జయిద్దాం

క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్‌క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.

**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.
సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.
అవాంఛనీయంగా బరువు తగ్గడం.
ఆకలి మందగించడం.
ఆయాసం, నీరసించిపోవడం.
దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.
ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**

క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది.

## హెల్మెట్ ధరింపు ప్రతీ ఒక్కరూ ప్రాముఖ్యతగా తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ




అనంతపురం,: జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసులు ఈరోజు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రత మరియు



రక్షణలో భాగంగా అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు జాతీయ/రాష్ట్రీయ/జిల్లా రహదారులపై సంచరిస్తూ వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు చేపట్టారు. ప్రతీ

# వంతారా ఎంతో వింతేరా..!

















చిన్న పిల్ల[illegible] ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ొ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!

# ఈనెల 19వ తేదీన స్వర్ణ ఆంధ్ర

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలి


**- : షాపులు, ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను సేకరించాలి**

**- : అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం, : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారంను స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా ప్రకటించిందని, ఈ మాసం మూడో శనివారం పారిశుధ్యం, పరిశుభ్రతను పెంపొందించేందుకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం సాయంత్రం అన్ని శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



కార్యక్రమం నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రతి మాసం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాల నిర్వహణ చేపట్టడం జరుగుతున్నదని, ఏప్రిల్ మాసంలో మూడవ శనివారమైన 19 తేదీన ఇ -చెక్ అనే ప్రధాన అంశంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రపై కార్యక్రమానికి సంబంధించి ఒక చెక్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలలోని జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర యాప్ నందు అప్లోడ్ చేసి ఐటమ్స్ గురించి తెలియజేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్లు బాగా చేస్తున్నారని, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ నందు ఎంపీడీవోలు బాగా చేయడం లేదని, ఫిబ్రవరి నెలలో మన జిల్లా రెండో స్థానంలో కొనసాగుతుండేదని, మార్చి నెలలో ఏడవ స్థానంలో కొనసాగడం జరుగుతున్నదని, ఇలా జరగడం సరికాదని, ఈ పోర్టల్ కు సంబంధించినటువంటి అప్లోడింగ్ విధానంలో జిల్లా అధికారులు ఏం అప్లోడ్ చేయాలి, ఎంపీడీవోలు ఏమి ఏమి అప్లోడ్ చేయాలి అనే విధానాన్ని తెలియజేశారు. ఇ - చెక్ అంటే అన్ని మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలలోని ఇల్లు, దుకాణాలలో, కార్యాలయాలు, తదితర ప్రాంతాలలోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీ యూజ్ చేయడం, ఇందుకు షాపులు, ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్ ను పూర్తిగా సేకరించాలన్నారు. ఈవేస్ట్ ని సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. మన రోజు వారీ జీవితంలో స్వచ్ఛత అనేది భాగం కావాలన్నారు. ఇ చెక్ అనే అంశంనకు సంబంధించిన పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి శాఖలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన వివరాలను స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర యాప్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని, ఇందులో జిల్లాలోని ప్రతి శాఖలో అధికారులకు లాగించి ఇవ్వడం జరిగిందని, ఈ లాగిన్ లో ప్రత్యేకంగా ఇప్పుడు ఎంతమంది ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది, ఈ వేస్ట్ మెటీరియల్ ఎంత గుర్తించడం జరిగింది, ఎంతమంది విద్యార్థులు, పౌరులు, సిబ్బంది ప్రతిజ్ఞలో పాల్గొనడం జరిగిందో వారి సంఖ్యను చూపాలని, స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రపై కార్యక్రమానికి సంబంధించిన గ్రామసభ నిర్వహించారా లేదా, రేపు చేపట్టి రోడ్డు పనులు, స్కూల్స్, దేవాలయాలు, పబ్లిక్ ప్రాంతాలు నిర్వహించిన డ్రైవ్ కి సంబంధించి యాప్ నందు స్పష్టంగా తెలియజేయాలని, అలాగే మోడల్ స్వచ్ఛత విలేజ్ అవార్డుకు సంబంధించి వార్డులకు, వీధులకు, వ్యక్తులకు, విద్యార్థులకు, స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనిన వారికి అవార్డు ఇవ్వడం జరుగుతున్నదని, దానికి సంబంధించి యాప్ నందు వాటిని కూడా నమోదు చేయాలని తెలియజేశారు. ఇలా పలు రకాల అంశాలపై జిల్లా అధికారులకు, సంబంధిత అధికారులకు తెలియజేశారు. స్థానిక సంస్థలలో ఈ వ్యర్థాలను సేకరించి గుజరీ వారికి అమ్మకూడదని, వాటిని %ాభౌాజ% నందే నిల్వ చేసి వాటిని త్వరలో %ాూాజ% వారి ద్వారా ఏర్పాటు చేసే కియోస్క్ ల ద్వారా అమ్మకం జరపాలని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో ఎస్.హెచ్.జి గ్రూప్ వారు, ఈ వ్యర్థాలను సేకరించే పనులను అప్పగించాలని, పిడి మెప్మా దీనిని పర్యవేక్షించాలని, గ్రామీణ ప్రాంతాలలో ఎస్.హెచ్.జి మెంబర్లు ఈ వ్యర్థాలను సేకరించాలని దీనిని డిఆర్డిఏ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే వేసవికాలం ఉన్నందున ప్రతి కార్యాలయంలో, వార్డులలో సెక్రటరీల ఇంచార్జ్ గాను, గ్రామపంచాయతీలలో పంచాయతీ సెక్రటరీలు ఇంచార్జ్ గాను చలివేంద్రలను ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించి అధికారులు

## పెడనలో ఆర్యవైశ్య సంస్థల ఆధ్వర్యంలో నూతన వధూవరుల పరిచయ వేదిక !



పెడన : పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పెడనలో రేపు ఆదివారం స్థానిక శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న తెలియజేశారు. పెడన పట్టణంలో తొలిసారి నిర్వహిస్తున్న ఆర్యవైశ్యుల వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారు వినియోగించుకోవచ్చని ఈ కార్యక్రమానికి ఏ విధమైన ఎంట్రీ ఫీజు లేదని డా. కొల్లూరి తెలియజేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఉదయం కాఫీ టిఫిన్లు మధ్యాహ్నం భోజనములు ఏర్పాటు చేశామన్నారు డా. కొల్లూరి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ మామిడి వెంకట వరప్రసాదరావు కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగసాయి పాల్గొనుచున్న ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వధూవరులు పాల్గొని తమ జీవిత భాగస్వామిని ఎంచుకోవాలని డా. కొల్లూరి పిలుపునిచ్చారు.

## ఏఎస్ఆర్ జిల్లాలో 362 కిలోల గంజాయి పట్టివేత: ఒకరు అరెస్టు



విజయవాడ : మత్తుపదార్థాల అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. నిరంతర పర్యవేక్షణ చర్యల్లో భాగంగా, ఎక్సైజ్ విభాగం స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) టీమ్-2 బృందం పెద్దవైలు మండలం, గుతులపుట్టు గ్రామంలో చేపట్టిన దాడిలో 362 కిలోల పొడి గంజాయిను పట్టుకుంది. విశ్వసనీయ సమాచారంతో, ఎస్టీఎఫ్ 2 కు నేతృత్వం వహిస్తున్న టి. మధుబాబు ఆధ్వర్యంలో అమరావతి నుంచి ఈ మారుమూల ప్రాంతం చేరుకుని తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ఏపీ 39 ఎంవై 2005 నంబరు గల కమాండర్ జీప్‌లో గంజాయి రవాణా జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ దాడిలో వాహనం డ్రైవర్‌ను అరెస్టు చేశారు. గంజాయి కొనుగోలుదారు, సరఫరాదారు/ఆస్తి యజమాని ఇద్దరిని ఈ కేసులో నిందితులుగా గుర్తించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.12.67 లక్షలుగా అంచనా వేశారు. వాహనం విలువ రూ.4 లక్షలుగా ఉంటుందని అధికారులు తెలిపారు. మొత్తం రూ.16.67 లక్షల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు. వీరు తరచూ సమీక్షలు చేయడం, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలను ఇవ్వడం ద్వారా వ్యవస్థ మరింత చురుకుగా పనిచేసేలాచూడగలిగారు. ఈ విజయవంతమైన దాడులకు సాధారణ పరిపాలన (రాజకీయం), ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ప్రేరణగా నిలిచారు.

## చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర ఎల్ల



విజయవాడ : పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు సుచిత్ర ఎల్ల చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా శుక్రవారం విజయవాడలోని ఆప్కో భవన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుచిత్రా ను రెండు సంవత్సరాల కాలపరిమితితో క్యాబినెట్ హోదా లో నియమించింది. ఈ పదవిలో ఆమె రాష్ట్రంలోని చేనేత, హస్తకళా రంగాల బలోపేతానికి వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించనున్నారు. పాలసీ మార్పులపై సలహా, సుస్థిర అభివృద్ధి, మార్కెట్ ప్రాప్యత పెంపు, డిజిటల్ వేదికలు, జియోగ్రాఫికల్ ఇండికేషన్ గుర్తింపుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఆమె దృష్టి కేంద్రీకరిస్తారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి పాల్గొని, సుచిత్ర ఎల్లకు శాఖ పురోగతి గురించి వివరించారు. పారిశ్రామికత రంగం లో ఆమెకు ఉన్న అనుభవం, నాయకత్వం చేనేత రంగానికి మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రంగాల వారీగా లక్ష్యబద్ధమైన అభివృద్ధికి నిపుణులను సలహాదారులుగా నియమించేందుకు చేపట్టిన విస్తృత ప్రణాళికలో భాగంగా సుచిత్ర ఎల్ల నియామకం జరిగింది. కార్యక్రమంలో ఆప్కో అధికారులు నాగేశ్వర రావు, కన్న బాబు, రాజా రావు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నారాయణతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి భేటి

### పలు కీలక అంశాలపై సుదీర్ఘ చర్చ



నెల్లూరు : నెల్లూరులోని మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను శుక్రవారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి వారు పుష్పగుచ్ఛం అందజేసి బేటీ అయ్యారు. వారి వెంట నెల్లూరు కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ నందన్ ఉన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కేంద్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు అంశాలను వారు సుదీర్ఘంగా చర్చించారు. సింహపురి ప్రజల సంక్షేమం, నెల్లూరు అభివృద్ధి ధ్యేయంగా సమిష్టిగా ముందుకెళ్లేందుకు మార్గదర్శకాలు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రజాభీష్టం మేరకు నెల్లూరు అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని ఈ సందర్భంగా వారు నిర్ణయించారు.

## అనుమానాస్పద స్థితిలో కానిస్టేబుల్ మృతి...



కామారెడ్డి **ఏప్రిల్ 18 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** అనుమానాస్పద స్థితిలో ఓ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా పిట్లం మండలం సిద్దాపూర్ చెరువు కట్ట వద్ద ఉదయం బుచ్చయ్య (35) కానిస్టేబుల్ విగతజీవిగా పడి ఉండడంతో, స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. బుచ్చయ్య రాత్రి వేళ బైక్ పై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యాడా లేదా ఏదైనా అనుమానాస్పద సంఘటన జరిగి ఉంటుందా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. రెండు సంవత్సరాలుగా బుచ్చయ్య పిట్లం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బుచ్చయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం..



కామారెడ్డి : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని రెడ్డిపేట గ్రామంలో పెద్దమ్మ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా ఆ సంఘం సభ్యులు నిర్వహించారు. ముదిరాజ్ ల కుల దైవం, ఇంటి ఇలవేల్పు పెద్దమ్మ కళ్యాణోత్సవంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ముదిరాజ్ కుల పెద్దలు, చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర యూత్ నాయకులు ఇలియాస్, మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి లకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నర్సగౌడ్, కోలకాని ప్రసాద్, నాయిని నర్సింలు, విట్టల్ నాయక్, దన్ సింగ్, కుమ్మరి శంకర్, తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పిపిపి విధానంలో 10 వైద్య కళాశాలల్ని నిర్మిస్తాం

**గత ప్రభుత్వం ఆర్భాటంగా పనులు మొదలు పెట్టింది..మధ్యలో వదిలేసింది**

**రూ.8,800 కోట్లకు గాను కేవలం రూ.2100 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది**

**పెనుగొండ కాలేజీలో పునాదులేసి మొదటి అంతస్తు మాత్రమే నిర్మించారు**

**రెండేళ్లలో పెనుగొండ వైద్య కళాశాలను అందుబాటులోకి తెస్తాం**

**అరకొర వసతులు...బోధనా సిబ్బంది కొరతతో నాణ్యమైన వైద్య సాధ్యమా**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



పెనుకొండ : కూటమి ప్రభుత్వం 10 వైద్య కళాశాలలను పిపిపి (ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్య) విధానంలో నిర్మించాలని నిర్ణయించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన పెనుగొండలో మీడియాతో మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల అందుబాటులో వుండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 17 కొత్త వైద్య కళాశాలలను మంజూరు చేసిందన్నారు. అయితే వీటి ఏర్పాటు ప్రభుత్వ రంగంలోనా, ప్రైవేటు రంగంలోనా అన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలేసిందన్నారు. ఈ కళాశాలల ఏర్పాటు కోసం రు. 8800 కోట్లు ఖర్చు పెట్టాల్సి వుండగా గత ప్రభుత్వం ఆర్భాటంగా పనులు మొదలు పెట్టి గడచిన నాలుగేళ్ల కాలంలో 14 శాతం ఆర్థిక పురోగతిని చూపించి కేవలం రూ. 2100 కోట్లు ఖర్చు పెట్టిందని, అందులో కాంట్రాక్టర్లకు కేవలం 1400 కోట్లు మాత్రమే చెల్లించి పనులు అసంపూర్తిగా వదిలి వెళ్లిందన్నారు. ఈ ఖర్చు పెట్టిన నిధులు కూడా నాబార్డ్ ఇచ్చినవి లేదా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం కింద అందించిన నిధుల నుండి మాత్రమే ఖర్చుపెట్టారు తప్ప సొంతంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టిందన్నారు. నాలుగేళ్ల కాలంలో గత ప్రభుత్వం ఒక్క కళాశాలను కూడా పూర్తి చేసిన పాపాన పోలేదన్నారు. పెనుగొండలో పునాదులు వేసి కేవలం ఒక అంతస్తు మాత్రమే వేసి అసంపూర్తిగా గత ప్రభుత్వం వదిలేసిందని, ఈ విషయం స్థానిక ప్రజలకు తెలియంది కాదన్నారు. వైద్య కళాశాలల్ని పూర్తి చేసేశాం అంటూ గొప్పలు చెప్పుకొచ్చారని, వాస్తవ పరిస్థితి చూస్తే అందుకు పూర్తి భిన్నంగా ఉందన్నారు. 5 కళాశాలలను పూర్తి చేశామని చెప్పిన గత ప్రభుత్వం వాటిని అరకొరగా నిర్మించి సమీపంలోని వైద్యశాలలకు అనుసంధానించిందని, కేంద్ర ప్రభుత్వ వైద్య మండలి పరిశీలకుల బృందం వీటిని పరిశీలించినపుడు 50 శాతానికి పైగా సిబ్బంది కొరత వున్నట్లు నిర్ధారణయ్యిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఇందుకు మాజీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో నిర్మించిన వైద్య కళాశాల విషయాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చున్నారు. గత ప్రభుత్వం చేసిన ఇటువంటి నిర్వాకాల కారణంగా నాణ్యమైన వైద్య విద్యను అందరికీ అందుబాటులోకి తేవటం తమ ప్రభుత్వానికి పెను సవాలుగా మారుతోందన్నారు. ఎక్కడ చూసినా సిబ్బంది కొరత కనిపిస్తోందని, సరిపడా అసిస్టెంట్ ప్రొఫెసర్లుగానీ, అసోసియేట్ ప్రొఫెసర్లు , సీనియర్ రెసిడెంట్లు గానీ లేరని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 50 శాతం మేర సిబ్బంది కొరత ఉందని, సరిపడా బోధనా సిబ్బంది లేకుండా, అరకొర వసతులతో వైద్య కళాశాలల్ని గత ప్రభుత్వం ప్రారంభించడం వల్ల నాణ్యమైన వైద్య విద్యను అందించే పరిస్థితి లేదన్నారు. ఉన్న వైద్య వ్యవస్థలను పటిష్టం చేసి నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చే అంశంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. నాణ్యమైన వైద్య సేవలను అందించడం కోసం ఆయా విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులను రిక్రూట్ చేసుకోవటం సమస్యగా మారుతోందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం 10 వైద్య కళాశాలలను పిపిపి (ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్య) విధానంలో నిర్మించాలని నిర్ణయించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. భూమి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వ భాగస్వామ్యం వుంటుందని, వసతులు, నిపుణుల నియామకం వంటి అంశాలకు ప్రైవేట్ భాగస్వాములు బాధ్యత వహిస్తారని చెప్పారు. అయితే కళాశాలల యాజమాన్య హక్కు మాత్రం ప్రభుత్వం వద్దే వుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్పి)లను ఆహ్వానించామని, ఇందుకు భారీగానే స్పందన అందుతోందని వివరించారు. 33 ఏళ్ల పాటు లీజు ప్రాతిపదికపై వీటిని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తామని, ఇందులో నాణ్యమైన వైద్య సేవలను అందించటం అత్యంత ప్రధానమైన షరతు అని ఆయన వివరించారు. ఏది ఏమైనా వైద్య కళాశాలల ద్వారా అది ప్రభుత్వం లేదా ప్రైవేటు యాజమాన్యంలో వున్నప్పటికీ పేదలకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. అదే విధంగా విద్యార్థులకు ఎటువంటి నష్టమూ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలల్లో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తన హయాంలోనే ప్రభుత్వ వైద్య కళాశాల్లో సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఫీజుల విధానాన్ని తేవటాన్ని ఎలా సమర్థించుకుంటారని మంత్రి నిలదీశారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఫీజుల విధానం వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు తేడా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా ప్రైవేట్ కళాశాలల్లాగ ఫీజుల వ్యవస్థను తీసుకొచ్చి పేద విద్యార్థుల నోట మట్టి కొట్టారు. అయితే ఇటువంటి అడ్డంకులన్నింటినీ అధిగమించి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్రుషి చేస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సందర్భాలలో వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కూడా అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. పెనుగొండ వైద్య కళాశాలను రాబోయే రెండేళ్లలో అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా ఉమ్మడి అనంతపురం

**మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, రవికుమార్, సత్యకుమార్ యాదవ్**

**జగన్ వి డైవర్షన్ రాజకీయాలు**

**అవినీతి బాగోతాలు బయటపడుతుండడంతో వైసీపీలో కలవరం**

**అందుకే టీటీడీ గోశాలపై తప్పుడు ప్రచారాలు**

**గత పాలనలో అవినీతిని బయటకు తీస్తున్నాం...**

**దోషులను చట్టం ముందు నిలబెట్టి తీరుతాం.. : మంత్రుల ఫైర్**

**పార్టీ అంతర్గ సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి అనగాని**

**చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత**

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి**

**మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్**



మడకశిర : ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేయనున్నారని మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తమ అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు. మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామితో కలిసి మాట్లాడారు. ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు. వైసీపీ నాయకులకు హిందూత్వం మీద నమ్మకం లేదన్నారు. టీటీడీలో వైసీపీ నాయకులు టిక్కెట్ల విక్రయాల అక్రమాలను కూడా బయటకు తీస్తామన్నారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ చేశామని, గో సంరక్షణ భేషుగ్గా ఉందని అందరూ కితాబునిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థల్లో జరిగిన అవినీతిని వెలికితీయనున్నట్లు ఇన్చార్జి మంత్రి అనగాని స్పష్టంచేశారు.

చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత

రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు కర్నాటక బోర్డర్ లోఉన్న మడకశిర అభివృద్ధికి ఇటీవల సీఎం చంద్రబాబు వరాలు కురిపించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి అనంతరం జిల్లా అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. ఈరోజు సాగునీరు, తాగునీరు అందుతున్నాయంటే అందుకు కారణం సీఎంచంద్రబాబునాయుడేనన్నారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించారని, కియా మోటారు పరిశ్రమను తీసుకొచ్చారని తెలిపారు. హెచ్ఎన్ఎస్ కాలువ కోసం సీఎం చంద్రబాబుతోనూ, లోకేశ్ తోనూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామి తరుచూ మాట్లాడుతున్నారన్నారు. మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామన్నారు. మడకశిరలో సాగవుతున్న ఒక్క పంటను దృష్టిలో పెట్టుకుని, ఒక్క ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపిన విషయాన్నిమంత్రి గుర్తుచేశారు. మరికొన్నిపరిశ్రమలు కూడా తీసుకురాబోతున్నారన్నారు. సత్యసాయి జిల్లాలో అత్యధికంగా అభివృద్ధి జరుగుతున్న నియోజక వర్గం మడకశిర అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు .... మంత్రులు, ఎంపీలను కలిసి నిధులు ఎక్కువగా రాబట్టుకుని, నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష కృషిచేస్తూ మడకశిర రూపురేఖలు మార్చుతున్నారని కొనియాడారు. సూర్య ఘర్ కింద సోలార్ నిధులు ఎక్కువగా తీసుకొస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అని తెలిపారు. మడకశిరలోని ఎంజేపీ స్కూల్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి

రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మడకశిరలో విద్యుత్ సమస్యను దృష్టిలోపెట్టుకుని, నియోజక వర్గంలో కొత్తగా మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా చేస్తోందన్నారు. విద్యుత్ సమస్యలను తమ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మడకశిరలో సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పది వేల కనెక్షన్ మంజూరుచేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు ఉదయం పూట తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల పక్కన సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, ఇందుకోసం టెండర్లు సైతం పిలిచామని మంత్రి తెలిపారు. గడిచిన అయిదేళ్లు సోలార్ ప్లాంట్లు పెట్టేవారిని అప్పటి ప్రభుత్వం తరమేసిందన్నారు. దీనివల్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ వెనకబడిపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. దేశంలోనే రాయలసీమను సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అనుకూల ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మడకశిరతో పాటు సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మెస్ రాజు చేసిన పోరాటం అభినందనీయమన్నారు. మందకృష్ణ మాదిగ వలే యావత్తు మాదిగ సమాజం ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంతో 24 గంటలూ సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా కుటీర పరిశ్రమలతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. సూర్యఘర్ పథకం వల్ల వినియోగదారుడిగా ఉన్న సామాన్యుడు విద్యుత్ ఉత్పత్తిదారుడిగా అవకాశం కలుగుతుందన్నారు. మిగులు విద్యుత్ ను యూనిట్ రూ.2.09 పైసలకు ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశముందన్నారు. మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ ఏర్పాటుకు ఎక్కువ లీజుతో భూసేకరణ చేయనున్నామన్నారు. దీనివల్ల రైతుల జీవితాల్లో వెలుగురావడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాలు లభించనున్నాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు.


ప్రజల దృష్టిని మరల్చడానికే గోశాల అంశం

తమ అవినీతి బాగోతాలు బయటకొస్తున్నాయని గ్రహించిన ప్రజల దృష్టిని మళ్లించడానికి సున్నితమైన టీటీడీ గోశాలను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు వివేకా హత్య కేసులో 3, 4 ఇంచుల గాయాలున్నా గుండెపోటుతో రాజకీయం చేశారన్నారు. కోడికత్తి ఘటన విషయంలోనూ ఇలాగే డ్రామాలు ఆడారన్నారు. తాజాగా వైసీపీ నాయకుల అవినీతి, మద్యం అమ్మకాల్లో మింగేసిన వేల కోట్ల రూపాయలపై సిట్ ముందుకు విచారణకు రావాల్సి వస్తోందన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం కూడా వైసీపీ నాయకుల అవినీతి బాగోతాన్ని సిట్ ద్వారా బయటకు తీసుకొస్తున్నామన్నారు. అభివృద్ధి మీద, ప్రజా సంక్షేమం వారు మాట్లాడానికి ఏమీలేదన్నారు. అబద్ధపు, అసత్య ప్రచారాలు చేస్తూ, తమ రోత పత్రికలో రోత రాతలు రాస్తూ ప్రజల దృష్టికి మరల్చడానికి గోశాల డ్రామా అని అన్నారు. గత నాలుగు నెలలో వయస్సు మీరడం వల్ల గత నాలుగు నెలలో 44 గోవులు మరణించడడం వాస్తవమేన్నారు. ఆరు నెలలకు వైసీపీ హయాంలో 79 గోవులు మరణించాయని, ఆనాడు తమ కూటమి నాయకులు రాజకీయం చేయని విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. హిందూత్వం మీద, హైందవ మతం మీద నమ్మకంలేని వారు, అధికారం అడ్డం పెట్టుకుని వందల కోట్లు దోచేసిన వారు, టీటీడీ అమ్మేయాలని ప్రయత్నించిన వారు ఇవాళ గోశాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ఏనాడైనా సతీసమేతంగా టీటీడీ బ్రహ్మోత్సవాలకు వెళ్లారా..? అని మంత్రి సత్యకుమార్ యాదవ్ నిలదీశారు. భూమన కరుణాకరరెడ్డి తనయుడు ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడానికి ఫ్యాక్టరీని తయారు చేశాడన్నారు. భూమన తనయుడి ఎన్నికల అక్రమాలుబయటకొస్తున్నాయని, రక్షణ కల్పిస్తామని ఎస్పీ చెప్పినా కూడా గోశాలకుపోలేదని, ప్రజలు వాళ్ల డ్రామాలు గుర్తించారని అన్నారు. కల్తీ మద్యంలో భాగస్వామ్యులందరూ శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి సహ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చి ధాన్యాన్ని అమ్ముతున్న రైతులు..

- విచ్చలవిడిగా దండుకుంటున్న రైస్ మిల్లర్లు..
- నష్టాల ఊబిలోకి ఇరుక్కుపోతున్న రైతులు..
- దళారులకు అమ్ముకుంటున్న రైతులు..
- సొమ్ము చేసుకుంటున్న దళారులు....?
- బాయిల్డ్ పేరుతో పచ్చి ధాన్యాన్ని సేకరిస్తున్న వైనం..?
- అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమా...?
- తరుగు పేరుతో దంచుకుంటున్నారు...
- అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు దిగుమతులు

ప్రత్యేక కథనం...



కామారెడ్డి : కామారెడ్డి జిల్లాలో పలు మండల పరిధిలో సుమారు వేల ఎకరాలపైగా వరి సాగు చేశారు. మొట్ట మొదటగా వరినట్లు పూర్తి చేస్తారు, వరి కోతలు కూడా ముందుగానే వచ్చాయి. ప్రస్తుతం జిల్లాలో పలు మండలాలలో గత పక్షం రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఒకవైపు వర్షాలు, వడగండ్ల వర్షాల భయం, భయపెడుతున్న వాతావరణం, వెంటాడటంతో కోసిన ధాన్యాన్ని పచ్చిగా ఉండగానే దళారులకు అమ్ముకుంటున్నారు. దళారులు కూడా రైతుల అవసరాలను బట్టి ధర పెట్టడంతో అన్నదాతలు పచ్చి ధాన్యాన్ని వారికే అమ్ముకుంటున్నారు. కోసి ఎండబెట్టి అమ్ముకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంలో నిర్లక్ష్యం? ఈ మధ్య జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఏక్కడి ధాన్యాన్ని అక్కడనే ఆపివేయాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయని గతంలో అమలు చేశారు. రైతుల అవసరాలను బట్టి వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక అన్నదాతలు పచ్చి ధన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ముందుగానే వరి కోతలు వస్తాయని తెలిసిన అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహించడం, తప్పని పరిస్థితుల్లో ధాన్యాన్ని వ్యాపారస్తులకే అమ్ముకుంటున్నారు. మూడు కిలోల తరుగు తీసి 70 కిలోల సంచి భర్తీతో ధాన్యాన్ని వ్యాపారస్తులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా అదనంగా క్వింటాల్ కు రెండు కిలోల చొప్పున రైతుకు తెలవకుండానే తరుగు పేరుతో మోసం చేస్తున్న వైనం. ఇట్టి తెరవెనుక బాయిల్డ్ రైస్ మిల్లర్ ల యాజమాన్యం ఉందనే చెప్పవచ్చు..? రైస్ మిల్లర్లు ఏదేచ్ఛగా తెచ్చిన ధాన్యాన్ని కచ్చా, పచ్చిగా, పచ్చిగా ఉందని పలు కారణాలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వారికి నచ్చిన ధరకు రేటుని నిర్ణయించి, తదుపరి తరుగు పేరుతో సంచికి కిలో, అదనంగా మరో కిలో, ధర్మకంట పేరుతో టన్ను కు మరో 5 కిలోల చొప్పున ఏదేచ్ఛగా అధికారుల అండదండలతో అందిన కాడికి దండుకునే స్థాయిలో దిగజారుతున్న వైనం. ఈ విధంగా పచ్చిధాన్యాన్ని అమ్మే రైతుకు గిట్టుబాటు ధర ధాన్యానికి క్వింటాల్ కు 1700 నుంచి 1950 ధర అందించడంతో రైతులు ఇందులో జరుగుతున్న మోసాన్ని గుర్తించలేక మోసపోతున్నామనే ఆలోచన లేక దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకుంటున్న రైతులు. ఇట్టి వ్యవహారంపై ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడమే కారణం. వాస్తవానికి ప్రస్తుత పరిస్థితులలో గత కొన్ని రోజుల క్రితం ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటడం వలన వరి కోతల ముందుగానే సాగించారు. దీనికి తోడు వాతావరణంలోని మార్పుల వలన వరిలో మెడ విరుపు, కొంకి నల్లి, అగ్గి తెగులు, కండంతొలిచు తెగులుతో వరిలో దిగుబడి పై నష్ట ప్రభావం వాటిల్లింది. ఇలాంటి గడ్డు పరిస్థితులలో రైతుల నడ్డివీరుస్తున్న దళారులు సొమ్ము చేసుకుంటున్నారు అనడంలో సందేహం లేదు..? ఇలాంటి నష్టాల ప్రభావం వలన ప్రస్తుత కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ప్రారంభం కానందున తప్పని పరిస్థితులలో ప్రస్తుతం రైతులు ఇదే సరైన గిట్టుబాటు ధర అనుకుని అన్నదాతలు ధాన్యం కొనుగోలు కేంద్రం వైపు ఎదురు చూడకుండా కోసిన ధాన్యం కోసినట్లుగానే వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ఈ రబీ కాలం సీజన్లో పండించి దిగుబడి రైతులకు అంతంత మాత్రమే ఎకరాకు సుమారు 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నరు. ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి కట్టుదిట్టమైన ఆంక్షలతో చర్యలు చేపడితే అన్నదాత ముఖంలో ఆనంద ఉత్సవాలు కనిపిస్థాయి. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించడం వలన జిల్లాలో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. పక్షం రోజులపాటు ఎండలు దంచి కొట్టడం వలన 70 శాతం వరి కోతలు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు, ప్రతిపక్ష నాయకులు అందరూ ముందస్తు ఎన్నికలపై నిమగ్నమయ్యారు. అన్నదాతల గోస చూసేవారు లేకుండా పోయారు. తప్పని పరిస్థితిలో అన్నదాతలు పచ్చి దాన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ఇదే అదునుగా దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ సందర్భాన్ని అరికట్టే విషయంపై ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విశ్వసిస్తున్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న నైరుతి రెడ్డి



పామిడి : మండలంలోని పి.కొత్తపల్లి గ్రామం నందు రమేష్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి నూతన గృహప్రవేశలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం సునీల్ రెడ్డి , భయపరెడ్డి , ఆర్ సి వెంకటరామరెడ్డి, వైస్ ఎంపీపీ ఓబ్లేస్, సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి ,అనిల్ రెడ్డి ,రామనాథ రెడ్డి బెనకల రామిరెడ్డి , మరియు ఇతర వైయస్సార్సీపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## కార్యకర్త ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న వైసిపి నాయకులు



పామిడి : పట్టణంలోని పి. కొండాపురం గ్రామ వైసిపి కార్యకర్త జంగాల నరసింహుడు బైక్ యాక్సిడెంట్ జరగడంతో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స చేయించుకొని. తన నివాసంలో బెడ్ రెస్ట్ తీసుకుంటున్న నరసింహ ఇంటికి వెళ్లి వైసిపి నాయకులు పరామర్శించారు.అనంతరం ఆయన ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రధాన కార్యదర్శి సుధాకర్ ,మాజీ కౌన్సిలర్ రాజు , నాగేష్ , ఎస్సి సెల్ శీనా, బోయ రమణ , ఎల్లప్ప ,కొండాపురం రామాంజి , కొండాపురం సూరి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన





నంద్యాల జిల్లా డోన్ : డోన్ నియోజవర్గంలోని ప్యాపిలి మండలంలోని హుస్సేనాపురం గ్రామ సర్పంచ్ మహేశ్వర రెడ్డి కర్నూల్ పట్టణంలో నూతన గృహప్రవేశం చేశారు ఈ గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీ బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి , కొత్తపల్లి ఎంపీటీసీ మునీశ్వర రెడ్డి, సీతారామపురం సర్పంచ్ చిట్టే వేణుగోపాల్ రెడ్డి, డోన్ ప్యాపిలి మండలం నాయకులు మెట్టుపల్లి వెంకటేశ్వర రెడ్డి, గజేంద్ర రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలికి సన్మాన

### పూల మాలలు వేసి అభినందించిన సిసి హరిదాస్



సోమందేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా సంకారపు జయశ్రీ ని నియమించింది కూటమి ప్రభుత్వం,ఇందులో భాగంగా శుక్రవారం ధర్మవరంలోని పోలా కన్వేన్షన్ హలులో ఆమేను సన్మానించారు మంత్రి సత్యకుమార్,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్,ఇందులో భాగంగా సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు,మాస్టర్ వీవర్ సిసి హరిదాస్ మరియు నేసే కులస్థులు సంకారపు జయశ్రీ ని సన్మానించారు,దుశ్సాలువాతో ఆమెను సిసి హరిదాస్ సన్మానించి,ప్రత్యేక పూల మాలలతో సత్కారించారు,జయశ్రీ సిసి హరిదాస్ తో మాట్లాడుతు మీ ప్రేమ ఆప్యాయత వెల కట్టలేనివని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసిల సంక్షేమం కోసం పాటు పడుదామని,చేనేత వ్యవస్థకు పూర్వ వైభవం తెసుకురావడానికి మీ వంతు సహయ సాకారాలు అందించాలన్నారు జయశ్రీ,ఈ కార్యక్రమంలో పూజారి జగదిష్,జయరాములు,అమర్నాథ్,శ్రీనాథ్,ఎంపిటిసి పూజారి ఈశ్వరయ్య,రంగన గోపాల్,గట్టు మహేంద్ర,ఈశ్వర్,పల్లా నరసింహ,అనిల్,గణేషు,పూజారి మనోహరు తదితరులు పాల్గోన్నారు...

## ప్రధానమంత్రి సూర్య ఘ ర్ సోలార్ పథకం ద్వారాసబ్సిడీ ని పొందండి

### నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్



నంద్యాల జిల్లా:డోన్ : డోన్ పట్టణంలో శుక్రవారం రోజు పత్రికా విలేకరుల సమావేశంలో నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ డోన్ మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ నాగేశ్వర్ రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది డోన్ పట్టణ పురవీధుల యందు వినియోగదారులకు సూర్యమిత్ర సోలార్ వినియోగించుకోవడం వలన ప్రభుత్వ సబ్సిడీ బ్యాంకు రుణాలు పొంది కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ బిల్లులు చెల్లించడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని విద్యుత్ బిల్లులు చెల్లించిన తర్వాత కూడా కుటుంబానికి కొంత ఆదాయ వనరులు చేకూరుతాయని సిబ్బంది ప్రతి వినియోగదారునికి సూచనలు సలహాలు అందించడం జరిగింది. మండలంలోని విద్యుత్ అధికారులు సూర్య పథకం గురించి మంచి అవగాహన కలిగిస్తున్నారని ఈ అవగాహన వలన దారిద్ర రేఖకుదిగువగా ఉన్న కుటుంబాలకు ఆర్థిక వనరులు చేకూరుతాయని ఇది మంచి పథకం అని గుజరాత్ రాష్ట్రంలో ప్రతి వినియోగదారుడు నెలకు 5000 రూపాయలకు పైగా సంపాదించుకోగలుగుతున్నారని ఈ పథకమును కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని గుజరాత్ రాష్ట్రం మొత్తం ప్రతి కుటుంబము సోలార్ సబ్సిడీని పొందుతున్నారని సోలార్ వాడడం వలన వాతావరణ కాలుష్యం కూడా కలుషితం కాకుండా ఉంటుందని ఈ పథకాన్ని ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగించుకోవాలని కోరారు.ఈ పథకం గురించి వినియోగదారులకు అవగాహన కలిగిస్తున్న డోన్ మండల ఏఈ నాగేశ్వర్ రెడ్డి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## బెట్టింగ్ యాప్ లపై ఉక్కుపాదం మోపుతాం: మంత్రి లోకేష్



అమరావతి : బెట్టింగ్ యాప్‌లపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా రియాక్టయ్యారు. "బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయి. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడుతున్నారని నేను వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నాను. ఇది ఆపాలి. దీర్ఘకాలిక పరిష్కారం ఏమిటంటే నిరంతర అవగాహన, ఇంకా.. బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరించడం. మొత్తం దేశానికే ఒక ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నాం. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తాము." అని సదరు పోస్టులో లోకేష్ తెలిపారు.

# ధర్మవరం అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నాం.

**ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత**

**కుల , మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు**

**రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**





ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నామని , ప్రజాసమస్యలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కరింపజేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రిగారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు మేము గమనిస్తున్నాం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు రూ. 1.95 కోట్లకు పైగా, తాజాగా మరో రూ. 42 లక్షలు కలిపి మొత్తం రూ. 2.37 కోట్లు ప్రజలకు అందించటం జరిగింది. ఇది గత 10 నెలల్లో అభివృద్ధి పథంలో సాధించిన మైలురాయి. పేదలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ముందస్తుగా ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ప్రోత్సహించడమే మా లక్ష్యం. అలాగే, %టూవ్వతీ శీట జతీవసట్ (౯ూజ%) ద్వారా కూడా నిధుల మంజూరును వేగవంతం చేస్తున్నాం. మా సేవలో, మతం, కులం, రాజకీయ పార్టీలకు సంబంధం లేదు. ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యం. పేదలు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, తక్షణమే మా కార్యాలయాన్ని సంప్రదించగలరు. రెవెన్యూ సమస్యల విషయంలో రాష్ట్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. భూముల పేరు మార్పులు, వెబ్‌ల్యాండ్ సమస్యలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉన్నాం. పరిష్కారానికి సమయం పట్టవచ్చు, తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తాం. విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 28 మంది మెరిట్ విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ శిక్షణ, జాబ్ మేళాల్లో 5000 మందికి పైగా అప్లికేషన్లు, ఒక్కరోజులో 1800 మంది ఉద్యోగాల భద్రత.

### మౌలిక సదుపాయాల కల్పనలో కూడా :

100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం.10 పడకల డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి.4 ఎకరాల్లో ఎలక్ట్రిక్ మహాప్రస్థానం నిర్మాణం ప్రారంభం. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, షెడ్లు, బీసీ రుణాల అమలు. పీఎం కిసాన్ ద్వారా రైతులకు సోలార్ విద్యుత్, సాగునీటి పథకాలు. ఎక్స్టెండెడ్ మున్సిపల్ ఏరియాల్లో రోడ్లు, లైట్లు, తదితర అవసరాలపై ప్రత్యేక దృష్టి. ఫైనాన్షియల్ స్థిరత్వం ఏర్పడుతున్నందున, గత 20%-%30 ఏళ్లుగా చెల్లించని పరిహారాలను కూడా త్వరలో చెల్లించే ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం. ఈ కార్యాచరణలో మీడియా మిత్రుల సహకారం ఎంతో అవసరం. మీడియా ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం వల్లే, అర్హత లున్నవారు, అవసరమైన వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, కంచం లీలావతి, గిర్రాజ్ నగేష్, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్ , వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 65 లీటర్ల నాటు సారా సీజ్ ఇద్దరు వ్యక్తులు అరెస్టు



నంద్యాల జిల్లా డోన్ : నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ వారి ఆదేశముల మేరకు డోన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ప్యాపిలి మండలం ఆలెబాద్ తాండాలో నవోదయం 2.0 కార్యక్రమములో బాగంగా ఎక్సైజ్ మరియు ప్యాపిలి, రాచర్ల జలదుర్గం పోలీస్ వాళ్ళతో కలసి కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి ఇద్దరు వ్యక్తులను నుండి 65 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేసి కేసులు నమోదు చేయడమైనది

### ముద్దాయి వివరములు

1:ముదావత్ హేమ నాయక్ వయసు( 40 ) వీరి వద్దనుంచి 60 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేయడమైనది. ముదావత్ లక్ష్మణ్ నాయక్ వయసు (45) సం " వీరి వద్దనుంచి 05 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేయడమైనది. ఈ దాడులలో ఎక్సైజ్ సి. ఐ. బి. వరలక్ష్మి, జయరామ నాయుడు, ప్యాపిల్లి సి.ఐ వెంకట్రామి రెడ్డి, రాచర్ల యస్. ఐ రమేష్ బాబు, ప్యాపిలి యస్. ఐ మధుసూధన్, జలదుర్గం యస్. ఐ నాగార్జున, ఎక్సైజ్ యస్. ఐ. ఓ సోమశేకర్ రావు,పి దౌలత్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి, కానిస్టేబుల్ ఉమాకాంతారెడ్డి, గోపాల్ సింగ్, రంగాస్వామి బషీర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సహా ఉద్యోగికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులు



కర్నూలు : ఒకరి వైద్య చికిత్సల కోసం వెళ్లిన ఆ నలుగురు స్నేహితులు. సహాయం చేసేందుకు వెళ్లిన వారిని మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో కబళించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మిత్రులు. మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా నంద్యాల జిల్లా వాసులే ఈఘటన కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద సోమవారం చోటుచేసుకుంది. నంద్యాల కు చెందిన సునీలా నాయుడు 2011లో కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం ఇతను మహానంది పోలీసుస్టేషన్లో రెండేళ్లుగా కోర్టు %టూ% కానిస్టేబుల్గా పనిచేస్తున్నారు. కడప జిల్లాలో గత మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో. పోలీస్ కానిస్టేబుల్ కు త్రివగాయలు కావటంతో కర్నూల్ లోని ఓ ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న 2011 కు చెందిన సునీల్ నాయుడు కుటుంబ సభ్యులకు పోలీస్ మిత్రులు 90000 సహాయం అందించారు

## వక్ఫ్ సవరణ చట్టం పూర్తిగా రద్దు అయ్యేంత వరకు పోరాడుతాం

### వక్ఫ్ సవరణ చట్టం పూర్తిగా రద్దు అయ్యేంత వరకు ముస్లిం సమాజం పోరాడాలని... పిలుపు నిచ్చిన వైఎస్సార్సీపీ మైనార్టీ నేతలు

నంద్యాల జిల్లా:: ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం జరిగే వక్ఫ్ సవరణ చట్టాన్ని అములు కాకుండా ప్రతి




ఒక్కరు ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని, పూర్తిగా రద్దు అయ్యేవరకు ఉద్యమించాలని నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ మైనార్టీ నేతలు ఇంటెక్చువల్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, మౌలానా ఇంతియాజ్ అహ్మద్, షఫీ, హాఫీజ్ అబ్దుల్ గఫూర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వక్ఫ్ సవరణ బిల్లుపై వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మౌలానా ఇంతియాజ్ అహ్మద్, రసూల్ ఆజాద్, దేవనగర్ బాష మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం కేంద్రంలోని ఉభయ సభలలో ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం కలిగించే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెడితే అందుకు మద్దతుగా టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతు పలకడం ముస్లిం సమాజానికి తీరని ద్రోహం చేయడమన్నారు. ముస్లింల ఓట్లతో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు తమను మోసం చేశారని ముస్లింల శ్రేయస్సు కొరకు అల్లాపేరున దాతలు ఇచ్చిన భూములను కొల్లగొట్టేందుకు నల్లచట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఇది ఆన్యాయం అన్నారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నేతలు రెండు సభలలో వ్యకిరేక ఓటు వేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లింలకు మద్దతుగా వైఎస్సార్సీపీ ఆద్వర్యంలో నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి నాయకత్వలో గాంధీ చౌక్ నందు మహాధర్నా నిర్వహించి అన్ని పార్టీల మద్దతుతో నిర్వహించారని పేర్కొన్నారు. ముస్లిం అయి ఉండి కూడా మౌలానా ముస్తాక్ అహ్మద్ ముస్లింలకు నష్టం కలుగుతుంటే వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకించకుండా మద్దతు పలకడం దారుణంగా ఉందన్నారు. నాడు లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక అని అనేక సభలను నిర్వహించారని నేడు అటువంటి ధైర్య ముస్లింలకు ఇవ్వకపోగా నేడు ఆయన టీడీపీ రాజ్యాంగ పరిరక్షణ వేదికకు మద్దతు పలకడం సబబుగా లేదన్నారు. లక్షలాది ఎకరాలను కొల్లగొట్టేందుకు మోడీ చేస్తున్న కుట్రలను ముస్లిం సమాజం ఏకతాటిపైకి వచ్చి తిప్రికొట్టాలని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేసేంత వరకు పోరాడాలని వారు కోరారు

## ఎన్డీఏ కార్యాలయంలో గిన్నీస్ రికార్డ్ విజేతలకు ఘన సన్మానం

**ధర్మవరం కూచిపూడి కళాకారులకు మంత్రి సత్య కుమార్ యాదవ్**

**గిన్నీస్ సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేశారు.**

**భవిష్యత్‌లో ఇంకా గొప్ప అవకాశాలు కల్పిస్తానన్న మంత్రి సత్యకుమార్ యాదవ్.**





ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ గారు శుక్రవారం ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్య శిష్య బృందం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో 2023 లో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యం లో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ సన్మానించారు.గురువు బాబు బాలాజీ నీ వారి కృషిని కొనియాడారు.12 మంది వారి సమక్షం లో కూచిపూడి ఝూనుత శబ్దం అనే నాట్యాన్ని ప్రదర్శించారు.నాట్యం చేసిన కళాకారులను ఎంతగానో ప్రశంసించారు.మీ వల్ల ధర్మవరం నియోజక వర్గం కి మంచి పేరు,గుర్తింపు వచ్చిందని ప్రశంసించి, భవిష్యత్తు లో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని ఆశీర్వదించారు .ఇంతటి మహా అవకాశం ఇచ్చి తమ శిష్యులను సన్మానించి నందుకు గురువు బాబు బాలాజీ, రామ లాలిత్య తమ ఆనందాన్ని ,మంత్రిగారికి ధన్యవాదములు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, గిర్రాజ్ నగేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనం కోసం బీసీలు ఐక్యతను చాటుకోవాలి.. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

**వైసీపీ పాలనలో బీసీ నిధుల దుర్వినియోగం ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**బీసీలకు న్యాయం చేసిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ -ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.**

ధర్మవరం ఏప్రిల్ 18 : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం లో హక్కుల సాధనం కోసం బీసీలు అందరూ



ఐక్యతను చాటుకోవాలని, అప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్ లో మహిళ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమితులైన సంకారపు జయశ్రీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, రాష్ట్రంలో బిసి సంఘము యొక్క ప్రాధాన్యతను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు, విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ చిరంజీవి, జిల్లా అధ్యక్షులు నామాల శంకర్, రాష్ట్ర నాయకులు క్రాంతి కుమార్, ఏపీ స్వీట్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమాతం కాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరీక్ష సుధాకర్ తదితరులు హాజరు కావడం జరిగింది. తొలుత జ్యోతి ప్రజలను చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హక్కులపై పోరాట ప్రతిభను చైతన్య పరచాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని తెలిపారు. ఐక్యంగా ఉన్నప్పుడే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి సంఖ్యాబలం పెంచుకునే అవకాశం ఉంటుంది అని వారు స్పష్టం చేశారు. చట్టసభల్లో బీసీల గురించి ప్రస్తావించిన మహనీయుడు కీర్తిశేషులు నందమూరి తారకరామారావు అని వారు గుర్తు చేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పక్కదార పట్టించింది వైసిపి ప్రభుత్వమేనని వారు దుయ్యబట్టారు. బీసీల పిల్లలను సాధ్యమైనంత వరకు ఉన్నత చదువులు చదివించాలని అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అంతేకాకుండా బీసీలు రాజకీయాల్లో రాణించాలని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి సభలు అప్పుడప్పుడు నిర్వహించి బీసీ సంఘం ఐక్యతను చాటాలని తెలిపారు. రాష్ట్ర బీసీ సంఘం మహిళ అధ్యక్షురాలుగా సంకారపు జయ శ్రీ ఎంపిక కావడం సంతోషిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్టీ రామారావు 33 శాతము రిజర్వేషన్ కల్పించిన ఘనత వారిదే అని తెలిపారు. పోరాటాలు కొద్దికొద్దిగా ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయని తెలిపారు. బీసీలంతా ఏకమైతే నే ఏ సమస్యనైనా తప్పక సాధించుకోగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిర్రాజరవి, పోలా ప్రభాకర్, డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, గుద్దు మరి ఆదినారాయణ యాదవ్ ముత్తుకూరు బీబీ, నాగూర్ హుస్సేన్ తో పాటు వందలాదిమంది నియోజకవర్గము నుండి రాష్ట్ర నుండి బీసీ సంఘం నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి సత్య కుమార్ యాదవ్ వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ ఘనంగా సన్మానించారు



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని బీజేపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయం లో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్య శిష్య బృందం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో 2023 లో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యం లో పాల్గొని గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి సత్య కుమార్ యాదవ్ వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ ఘనంగా సన్మానించారు.గురువు బాబు బాలాజీ నీ వారి కృషిని కొనియాడారు.12 మంది వారి సమక్షం లో కూచిపూడి ఝూనుత శబ్దం అనే నాట్యాన్ని ప్రదర్శించారు.నాట్యం చేసిన కళాకారులను ఎంతగానో ప్రశంసించారు.మీ వల్ల ధర్మవరం నియోజక వర్గం కి మంచి పేరు,గుర్తింపు వచ్చిందని ప్రశంసించి,భవిష్యత్తు లో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని ఆశీర్వదించారు.ఇంతటి మహా అవకాశం ఇచ్చి తమ శిష్యులను సన్మానించి నందుకు గురువు బాబు బాలాజీ, రామ లాలిత్య తమ ఆనందాన్ని , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ధన్యవాదములు తెలియ చేశారు.

## ప్రేమ కరుణ త్యాగం క్షమించే గుణం ఒక ఏసుప్రభువుకే ఏడు మాటలు ద్వారా తెలిపారని రెవరెండ్ ఎం రాజేంద్ర బాబు, ఎం శామ్యూల్ లాబర్ బాబు



నంద్యాల జిల్లా డోన్ : డోన్ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే ఘనంగా జరిగిందిలి డోన్ చర్చి నందు సంఘ కాపరులు రెవరెండ్ మేకల రాజేంద్ర బాబు రెవరెండ్ లి శామ్యూల్ బాబు ఇద్దరు కలిసి ఏసుప్రభుల వారు మానవాళిని రక్షించుటకు ఈ లోకానికి వచ్చాడని కొందరు అతని పైన నిందలు వేసి సిలువ మరణానికి అప్పగించారు



ఏసుప్రభు వారు సిలువలో మరణించే ముందు ఏడు మాటలు పలికి ఉన్నాడు ఆ ఏడు మాటల గురించి చక్కగా వివరించి ఏసుప్రభుల వారు సిలువలో చూపించిన ఆ ప్రేమ కరుణ త్యాగము క్షమించే గుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఆ ఏడు మాటలు మనము అనుసరించి జీవించాలని చెప్పి సంఘానికి తెలియపరిచారు సంఘమంతా శ్రద్ధగా వాక్యము విని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసిన ప్రపంచంలో ప్రజలందరూ సంతోషంగా సమాధానంతో ఉండాలని అన్నారు 40 రోజులపాటు ఉపవాస ప్రార్థనలు పాల్గొనడం ఎంతో సంతోషమని ఉన్నారు ప్రార్థన చేశారు సంఘ కాపరి యొక్క ప్రార్థన ఆశీర్వాదాలతో ఆరాధన ముగిసిన అనంతరం చర్చి ఆవరణంలో ఏర్పాటుచేసిన ప్రేమ విందులో భక్తులు పాల్గొన్నారు

## అహోబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి






నంద్యాల : నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం నల్లమల అరణ్యంలో వెలసిన అహోబిలం నవ నరసింహ క్షేత్రాన్ని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ ఎంపీ బైరెడ్డి శబరి సందర్శించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు, ఆలయం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మ వార్లకు విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మండపంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని అర్చకులు వేదాశీర్వాదంతో దీవించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి చిత్ర పటం, తీర్థ ప్రసాదం అందించి సత్కరించారు. ఈ పూజల్లో కర్నూల్ ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నంద్యాల ఎంపీ ఆఫీస్ ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, పుల్లయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## బికేఎస్ సీఐగా పుల్లయ్య బాధ్యతలు స్వీకరణ:-



శింగనమల, : అనంతపురం జిల్లా, శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండలం కడప జిల్లా నుంచి బదిలీపై వచ్చిన పుల్లయ్య శుక్రవారం బికేఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ,కర్ణాకర్ విఆర్కు వెళ్లిన నేపథ్యంలో కాలిగావుండటంతో ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు తనను ఇక్కడికి బదిలీ చేసినట్లు పుల్లయ్య తెలిపారు. స్థానికంగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని,శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.


## బీసీ రాష్ట్ర అధ్యక్షురాలిని సన్మానించిన: పాత్రికేయులు



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని పోలా కళ్యాణమండపంలో శుక్రవారం రోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ సంకారపు జయ శ్రీ సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సన్మాన సభ కార్యక్రమంలో సంకారపు జయ శ్రీ గారిని పాత్రికేయ మిత్రులు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసులు స్వామి, ప్రజా సమాచార్ పత్రిక శ్రీ సత్య సాయి జిల్లా ఇంచార్జ్ ఎమ్ . దొడ్డప్ప, బిగ్ టీవీ రిపోర్టర్ నరసింహుడు, స్వతంత్ర ఛానల్ రిపోర్టర్ ఆర్ గోవర్ధన్ రెడ్డి, ఆంధ్రప్రభ రిపోర్టర్ గ్రంధి శ్రీనివాసులు, రిపోర్టర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# కాటేస్తున్న కాల నాగులు

### జోరుగా ఫైనాన్స్ దందాలు, అక్రమ చిట్టి వ్యాపారాలు




నంద్యాల జిల్లా:డోన్(: డోన్ నియోజకవర్గంలో మున్సిపల్ పట్టణ కేంద్రంగా వడ్డీ ఫైనాన్స్ దందాలు, అక్రమ చిట్టి వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నాయి. అమాయక నిరుపేద ప్రజల, చిరు వ్యాపారుల అవసరాలను ఆసరాగా చేసుకుని తూతూ మంత్రంగా అనుమతులు పొంది ప్రభుత్వానికి దొంగ లెక్కలు చూపెడుతూ డోన్ పట్టణంలో ఫైనాన్స్ వడ్డీ వ్యాపారాన్ని, చిట్టిల వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారు. అమాయక నిరుపేద ప్రజల నుంచి అధిక వడ్డీలను వసూలు చేస్తూ ఫైనాన్స్, చిట్టీల వ్యాపారులు కాసులు దండుకుంటున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్ దందా ,చిట్టిల వ్యాపారాలు బహిరంగంగా జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ ఫైనాన్స్ వడ్డీ దందాలు, చిట్టి వ్యాపారాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ కాసులు అడ్డగోలుగా సంపాదించడమే ధ్యేయంగా




అమాయక నిరుపేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని మధ్యతరగతి కుటుంబాలను అగాధంలోకి తోసేస్తున్నారు. సమాజంలో చిరు వ్యాపారాలు చేసే వ్యాపారులు సైతం అక్రమ వడ్డీ దందా ఫైనాన్సర్ ల వద్ద నుండి అప్పులు తీసుకొని చిక్కులు కొని తెచ్చు కుంటున్నారు. అమాయక నిరుపేద ప్రజల అవసరాలను అణువుగా మలుచుకొని ఫైనాన్స్ చిట్టి వ్యాపారాలను దర్జాగా నిర్వాహకులు కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా దూరప్రాంతాల నుంచి వలస వచ్చి మరి ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నారు.పలు మండలాలకు చెందిన వ్యక్తులు డోన్ వచ్చి కూటమికట్టి జోరుగా ఫైనాన్స్, చిట్టి వ్యాపారాలను దర్జాగా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్ వడ్డీ దందా, చిట్టి వ్యాపారాల్లో అధిక లాభాలు ఉండడంతో ఈ అక్రమ వ్యాపారాలు జోరుగా నడుస్తున్నాయి. ఫైనాన్స్ ల, చిట్టిల వ్యాపారులు అధిక వడ్డీలను, నెలవారి చిట్టి డబ్బులను ఈ అక్రమ వ్యాపారస్తులు ముక్కు పిండి మరి డబ్బులను వసూలు చేస్తూ కాసులు దండు కుంటున్నారు. ఈ అక్రమ వ్యాపారులకు అడ్డు చెప్పేవారు ఎవరూ లేకపోవడంతో.. విచ్చలవిడిగా అక్రమ పద్ధతిలో కూడబెట్టిన డబ్బు ఉందన్న మదంతో మార్కెట్లో వారే తీస్మారా?న్లు అనుకోవడంతో వారి ఇష్టారాజ్యమే కొనసాగుతుంది.

### డైలీ, వీక్లీ, నెలవారి అంటూ అధిక వడ్డీల, చిట్టి డబ్బుల వసూళ్లు...

రోజువారి, వారాంతపు, నెలవారి ఫైనాన్సుల పేరిట తూతూ మంత్రంగా తీసుకున్న అనుమతులతో, ప్రభుత్వ అధికారులకు దొంగ లెక్కలు చూయిస్తూ ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్ను ఎగ్గొడుతూ.. అమాయక నిరుపేద ప్రజలకు వ్యాపారులకు బురిడీ కొడుతూ వడ్డీ వద్ద ప్రాంసరీ నోట్లలో ఖాళీలను ఉంచుతూ .. నిరుపేద ప్రజల నుంచి దర్జాగా వడ్డీలను వసూలు చేస్తూ ఈ అక్రమ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ ఫైనాన్స్, చిట్టి వ్యాపారాలను అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి చూసి చూడనట్లుగా వ్యవహ రించడంపై ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయక నిరుపేద ప్రజల, చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారుల అవసరాలను ఆసరాగా తీసుకొని ఇష్టారితిన అధిక వడ్డీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ లు, అక్రమ చిట్టి వ్యాపారాలు నడిపే అక్రమార్కుల ఆగడాలు తట్టుకోలేక చిరు వ్యాపారులు, అమాయక నిరుపేద ప్రజలు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది.అధిక సంఖ్యలో బహిరంగంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ వడ్డీ దందా, చిట్టి వ్యాపారాలు నడుపుతూ అమాయక నిరుపేద ప్రజల, చిరు వ్యాపారుల దోచుకుంటూ కోట్లకు పడగ లెత్తిన సదరు అక్రమ ఫైనాన్స్ వడ్డీ దందా,చిట్టి వ్యాపారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని అమాయక నిరుపేద ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు. డోన్ పట్టణంలో జరుగుతున్న ఇల్లీగల్ ఈ అక్రమ వ్యాపారాలను మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు ఇకనైనా అక్రమ వ్యాపారాలను అరికట్టి వ్యాపారుల దొంగ లెక్కలకు కళ్లెం వేసి, వ్యాపారుల చేత సజావుగా ప్రభుత్వానికి ఇన్కమ్ టాక్స్ చెల్లింపులను కట్టించి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పిపిపి విధానంలో 10 వైద్య కళాశాలల్ని నిర్మిస్తాం

**గత ప్రభుత్వం ఆర్భాటంగా పనులు మొదలు పెట్టింది..మధ్యలో వదిలేసింది**

**రూ.8,800 కోట్లకు గాను కేవలం**

**రూ.2100 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది**

**పెనుగొండ కాలేజీలో పునాదులేసి**

**మొదటి అంతస్తు మాత్రమే నిర్మించారు**

**రెండేళ్లలో పెనుగొండ వైద్య కళాశాలను**

**అందుబాటులోకి తెస్తాం**

**అరకొర వసతులు...బోధనా సిబ్బంది**

**కొరతతో నాణ్యమైన వైద్య సాధ్యమా**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**





పెనుగొండ ఏప్రిల్ 18 : శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ కూటమి ప్రభుత్వం 10 వైద్య కళాశాలలను పిపిపి (ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్య) విధానంలో నిర్మించాలని నిర్ణయించిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన పెనుగొండలో మీడియాతో మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల అందుబాటులో వుండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 17 కొత్త వైద్య కళాశాలలను మంజూరు చేసిందన్నారు. అయితే వీటి ఏర్పాటు ప్రభుత్వ రంగంలోనా, ప్రైవేటు రంగంలోనా అన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలేసిందన్నారు. ఈ కళాశాలల ఏర్పాటు కోసం రు. 8800 కోట్లు ఖర్చు పెట్టాల్సి వుండగా గత ప్రభుత్వం ఆర్భాటంగా పనులు మొదలు పెట్టి గడచిన నాలుగేళ్ల కాలంలో 14 శాతం ఆర్థిక పురోగతిని చూపించి కేవలం రూ. 2100 కోట్లు ఖర్చు పెట్టిందని, అందులో కాంట్రాక్టర్లకు కేవలం 1400 కోట్లు మాత్రమే చెల్లించి పనులు అసంపూర్తిగా వదిలి వెళ్లిందన్నారు. ఈ ఖర్చు పెట్టిన నిధులు కూడా నాబార్డ్ ఇచ్చినవి లేదా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం కింద అందించిన నిధుల నుండి మాత్రమే ఖర్చుపెట్టారు తప్ప సొంతంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టిందన్నారు. నాలుగేళ్ల కాలంలో గత ప్రభుత్వం ఒక్క కళాశాలను కూడా పూర్తి చేసిన పాపాన పోలేదన్నారు. పెనుగొండలో పునాదులు వేసి కేవలం ఒక అంతస్తు మాత్రమే వేసి అసంపూర్తిగా గత ప్రభుత్వం వదిలేసిందని, ఈ విషయం స్థానిక ప్రజలకు తెలియంది కాదన్నారు. వైద్య కళాశాలల్ని పూర్తి చేసేశాం అంటూ గొప్పలు చెప్పుకొచ్చారని, వాస్తవ పరిస్థితి చూస్తే అందుకు పూర్తి భిన్నంగా ఉందన్నారు. 5 కళాశాలలను పూర్తి చేశామని చెప్పిన గత ప్రభుత్వం వాటినిల అరకొరగా నిర్మించి సమీపంలోని వైద్యశాలలకు అనుసంధానించిందని, కేంద్ర ప్రభుత్వ వైద్య మండలి పరిశీలకుల బృందం వీటిని పరిశీలించినపుడు 50 శాతానికి పైగా సిబ్బంది కొరత వున్నట్లు నిర్ధారణయ్యిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఇందుకు మాజీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో నిర్మించిన వైద్య కళాశాల విషయాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చున్నారు. గత ప్రభుత్వం చేసిన ఇటువంటి నిర్వాకాల కారణంగా నాణ్యమైన వైద్య విద్యను అందరికీ అందుబాటులోకి తేవటం తమ ప్రభుత్వానికి పెను సవాలుగా మారుతోందన్నారు. ఎక్కడ చూసినా సిబ్బంది కొరత కనిపిస్తోందని, సరిపడా అసిస్టెంట్ ప్రొఫెసర్లుగానీ, అసోసియేట్ ప్రొఫెసర్లు , సీనియర్ రెసిడెంట్లు గానీ లేరని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 50 శాతం మేర సిబ్బంది కొరత ఉందని, సరిపడా బోధనా సిబ్బంది లేకుండా, అరకొర వసతులతో వైద్య కళాశాలల్ని గత ప్రభుత్వం ప్రారంభించడం వల్ల నాణ్యమైన వైద్య విద్యను అందించే పరిస్థితి లేదన్నారు. ఉన్న వైద్య వ్యవస్థలను పటిష్టం చేసి నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చే అంశంపై కూటమి ప్రభుత్వం ద్రుష్టి సారించిందన్నారు. నాణ్యమైన వైద్య సేవలను అందించడం కోసం ఆయా విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులను రిక్రూట్ చేసుకోవటం సమస్యగా మారుతోందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం 10 వైద్య కళాశాలలను పిపిపి (ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్య) విధానంలో నిర్మించాలని నిర్ణయించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. భూమి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వ భాగస్వామ్యం వుంటుందని, వసతులు, నిపుణుల నియామకం వంటి అంశాలకు ప్రైవేట్ భాగస్వాములు బాధ్యత వహిస్తారని చెప్పారు. అయితే కళాశాలల యాజమాన్య హక్కు మాత్రం ప్రభుత్వం వద్దే వుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్పి)లను ఆహ్వానించామని, ఇందుకు భారీగానే స్పందన అందుతోందని వివరించారు. 33 ఏళ్ల పాటు లీజు ప్రాతిపదికపై వీటిని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తామని, ఇందులో నాణ్యమైన వైద్య సేవలను అందించటం అత్యంత ప్రధానమైన షరతు అని ఆయన వివరించారు. ఏది ఏమైనా వైద్య కళాశాలల ద్వారా అది ప్రభుత్వం లేదా ప్రైవేటు యాజమాన్యంలో వున్నప్పటికీ పేదలకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. అదే విధంగా విద్యార్థులకు ఎటువంటి నష్టమూ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలల్లో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి తన హయాంలోనే ప్రభుత్వ వైద్య కళాశాల్లో సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఫీజుల విధానాన్ని తేవటాన్ని ఎలా సమర్ధించుకుంటారని మంత్రి నిలదీశారు. సెల్ఫ్ ఫైనాన్సింగ్ ఫీజుల విధానం వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు తేడా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా ప్రైవేట్ కళాశాలల్లాగ ఫీజుల వ్యవస్థను తీసుకొచ్చి పేద విద్యార్థుల నోట మట్టి కొట్టారు. అయితే ఇటువంటి అడ్డంకులన్నింటినీ అధిగమించి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో క్రుషి చేస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సందర్భాలలో వయబులిటీ గ్యాప్ ఫండింగ్ కూడా అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. పెనుగొండ వైద్య కళాశాలను రాబోయే రెండే ళ్లలో అన్ని వసతులతో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనపై మాదిగల సంబరాలు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఫలితంగా ఆర్డినెన్స్ జారీ:-



శింగనమల,: అనంతపురం జిల్లా,శింగనమల నియోజకవర్గం,నార్పల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఆర్డినెన్స్ను ప్రభుత్వం విడుదల చేసింది.ఇది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నడిపించిన 30 సంవత్సరాల ఉద్యమ ఫలితంగా సాధ్యమైంది. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తమ ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమాలు నిర్వహించినది తెలిసిందే.జాతి కోసం వారు జైలులకు వెళ్లి,కుటుంబాలను వదిలి త్యాగాలు చేశారు.ఎన్నో మాదిగ కుటుంబాల కష్టాలు,ఎన్నో అమర వీరుల త్యాగాల ఫలితంగా ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైంది. ఈ సందర్భంగా నార్పల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు రంగాపురం పుల్లప్ప,రాజగోపాల్,కేశేపల్లి ఆదెబ్బ,వేణుగోపాలు,లక్ష్మీ నారాయణ,ప్రసాదు,రమణయ్య, లక్ష్మీనారాయణ,రాజు, సూర్యనారాయణ,గోపాల, ధన,బయన్న,కుల్లాయప్ప, నారాయణ తదితర దళితులు పాల్గొని విజయోత్సవాలను నిర్వహించారు.ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త కష్టం వృథా కాలేదని, ఇదొక చారిత్రాత్మక విజయం అని నాయకులు అన్నారు.

## వడ్డీ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ప్రణాళికలు

శ్రీవారి భక్తులు హుండీలో సమర్పించే కానుకల డిపాజిట్లపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించింది. స్వామి సొమ్ముకు భద్రతతో పాటు ఆదాయంపై కూడా శ్రద్ధ వహిస్తోంది. ఈ విషయమై నియమించిన 'ఇన్వెస్ట్మెంట్ ఎక్స్పర్ట్ కమిటీ' చేసిన కీలక ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకుని గోవిందుడి ఖజానాను మరింత పెంచే దిశగా అడుగులు వేస్తోంది. స్వామివారిని దర్శించుకునే భక్తులు తమ స్థాయిని బట్టి హుండీలో కానుకలు సమర్పిస్తుంటారు. హుండీలో నగదుతో పాటు బంగారం, వెండి కూడా అందుతుంటుంది. గతేడాది ఏప్రిల్ నాటి లెక్కల ప్రకారం వివిధ బ్యాంకుల్లో టీటీడీ బంగారు డిపాజిట్లు 11,329 కేజీల వరకు ఉన్నాయి. వీటి విలువ రూ.8,496 కోట్లు ఉండవచ్చని అంచనా. ఇక నగదు ఫిక్సిడ్ డిపాజిట్లు రూ.18వేల కోట్లకు చేరాయి. బంగారు, నగదు డిపాజిట్ల ద్వారా 2024-25 వార్షిక సంవత్సరానికి రూ.1,253 కోట్ల వడ్డీ లభించినట్టు టీటీడీ బడ్జెట్లోనూ పొందుపరిచింది.

### డిపాజిట్ల భద్రతపై చైర్మన్, ఈవో ఆరా

ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో ఉన్న శ్రీవారి డిపాజిట్లపై టీటీడీ ప్రత్యేక దృష్టి పెట్టింది. వాటి భద్రతపై చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ఆరా తీశారు. ప్రైవేట్ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లు తిరిగి తీసుకుని ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్లు చేయగలమా? ఇందులో ఇబ్బందులు ఉన్నాయా? అనే అంశాలపై అధ్యయనం చేయాలని గతేడాది నవంబరులో జరిగిన బోర్డు సమావేశంలో తీర్మానం చేశారు. 'పబ్లిక్ సెక్టార్ బ్యాంక్- ఓన్లీ పాలసీ' విధానంపై మాజీ ఎన్నికల కమిషనర్, టీటీడీ ఈవోగానూ పనిచేసిన నిమ్మగడ్డ రమేశ్తో పాటు ఆర్బీఐ రిటైర్డ్ డిప్యూటీ గవర్నర్ గాంధీ, చెన్నై ఇండియన్ బ్యాంక్ రిటైర్డ్ చైర్మన్ సుందరరాజన్, స్టేట్బ్యాంక్ ఆఫ్ పటియాలా రిటైర్డ్ ఎండీ రమేశ్తో నిపుణుల కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ గతేడాది చివర్లో నివేదిక సమర్పించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే డిపాజిట్ చేయాలని భావిస్తే వడ్డీ రేట్లు కోల్పోవాల్సి వస్తుందని, కొన్ని ప్రైవేట్ బ్యాంకులతో పోలిస్తే వడ్డీ తక్కువ కాబట్టి మంచి ఫలితాలు రాకపోవచ్చని కమిటీ పేర్కొంది. ప్రస్తుతం ప్రైవేట్ బ్యాంకులైనా, పబ్లిక్ బ్యాంకులైనా ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగానే పనిచేస్తున్న

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com